

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సాగునీటి ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. నేను చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ప్రచార కార్యక్రమం అధికారపార్టీ వెన్నులో వణుకు పుట్టించింది. కాబట్టే నాపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించారు. ప్రజా సమస్యలపై పోరాట పంథా వీడొద్దు.. అక్రమ కేసులు నన్ను ఏం చేయలేవు. న్యాయం మనవైపు ఉంది. ధైర్యంగా పోరాటం చేయండి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


బీసీల నోరునొక్కడమే జగన్‌రెడ్డి లక్ష్యమా? : అచ్చెన్నాయుడు 3

కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు : మర్రెడ్డి 5

చంద్రబాబు అక్రమ అరెస్టుపై 28వ రోజూ కొనసాగిన నిరసనలు 6


# ఏపీ హేట్స్ జగన్!



## ప్రజలందరి మాటా ఇదేనన్న బొండా ఉమా

- ముఖ్యమంత్రి వై ఏపీ నీడ్స్ జగన్ అంటుంటే.. ఇక భరించలేం అని జనం అంటున్నారు
- ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి పేదల జీవితాలు తలకిందులైతే.. రాష్ట్రం రావణ కాష్టమైంది
- తాను పేదవాడిని, దళిత బంధువుని, బీసీల వెన్నెముకని అంటున్న జగన్ మాటలన్నీ ఎన్నికల జిమ్మిక్కులే
- గతంలో జగన్ 'నువ్వే మా నమ్మకం జగనన్న' అంటే ప్రజలు 'నిన్ను నమ్మం జగనన్న' అన్నారు
- గడపగడపకు అంటే జనం ఛీకొట్టారని ఇప్పుడు జగన్ బస్సు యాత్రలు అంటున్నాడు
- జగన్ పార్టీ దండాలయాత్ర చేసినా ప్రజలు అతన్ని, వైసీపీని నమ్మరు

2

## సుప్రీంలో వాడి, వేడిగా వాదనలు

**17 ఏ వర్తింపుపై గత తీర్పులను విపులంగా ప్రస్తావించిన చంద్రబాబు న్యాయవాది సాల్వే**

**క్వాష్ పిటిషన్‌పై విచారణ 13కి వాయిదా**



న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో వాదనలు వాడీ,వేడిగా కొనసాగాయి. చంద్రబాబు తరపున వాదనలు వినిపిస్తున్న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే 17 ఏ సెక్షన్‌కు సంబంధించిన వివిధ అంశాలు, మరికొన్ని కేసుల్లో వచ్చిన తీర్పులను ప్రస్తావించారు. అనంతరం సీఐడీ తరపున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. తదుపరి విచారణను ధర్మాసనం ఈ నెల 13వ తేదీకి వాయిదా వేసింది.

**యశ్వంత్ సిన్హా కేసును ప్రస్తావించిన సాల్వే..**

17 ఏ సెక్షన్ పరిధిలోని అంశాలను చంద్రబాబు తరపు న్యాయవాది హరీశ్ సాల్వే కోర్టు ముందుంచారు. రఫేల్ కొనుగోళ్లపై యశ్వంత్ సిన్హా వేసిన పిటిషన్, అనంతరం దాఖలైన పలు కేసులపై వచ్చిన తీర్పులను ఆయన ఉదహరించారు. రఫేల్ కేసులో జస్టిస్ కేఎం జోసెఫ్ ఇచ్చిన తీర్పును ప్రస్తావించారు. రఫేల్ కొనుగోళ్లపై 2019లో యశ్వంత్ సిన్హా దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లను

- మిగతా 2లో..

ఆరున్నర గంటలపాటు...

## అన్నీ సంబంధం లేని ప్రశ్నలే

- గూగుల్ చేస్తే తెలిసేవి నన్నడిగారు
- 50 ప్రశ్నలడిగితే కేసుకు సంబంధించింది ఒక్కటే
- ఐఆర్ఆర్‌పై సీఐడీ విచారణ అనంతరం మీడియాతో లోకేష్
- నేడు కూడా కొనసాగనున్న విచారణ



అమరావతి: దాదాపు ఆరున్నర గంటలపాటు ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్)తో సంబంధం లేని 50 ప్రశ్నలు తనను అడిగారని, ఇందులో 49 ప్రశ్నలు గూగుల్‌లో కొడితే వచ్చేవి ఉన్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం తాడేపల్లి సిట్ కార్యాలయంలో సీఐడీ విచారణ ముగిసిన అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడారు. తనను 50 ప్రశ్నలు అడిగినా,

- మిగతా 3లో..

ఎవరు నిజమైన పెత్తందారో

## ప్రజలకు బాగా తెలుసు: కొల్లు

- చంద్రబాబు అరెస్ట్‌పై జగన్ వ్యాఖ్యలు సైకోయిజానికి నిదర్శనం
- నాలుగున్నరేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు తీరని ద్రోహం
- తప్పుదోవ పట్టించడానికే మరలా బస్సుయాత్రలంటున్నారు
- క్రీడాశాఖ నిధులపై కన్నేసి ఆడుదాం ఆంధ్రా పేరుతో నాటకాలు

4

## కృష్ణా జలాలపై పోరాడాలి

**చంద్రబాబు సూచించారన్న పయ్యావుల**



- చంద్రబాబును జైల్లో పెట్టి బలహీన పరచాలనే జగన్ కుట్ర ఫలించలేదు
- కక్షతోనే అక్రమ కేసు పెట్టారని ప్రపంచమంతా నమ్ముతోంది
- జనం ఏపీ హేట్స్ జగన్ అంటున్నారు
- చంద్రబాబు జైల్లో ఉన్నా పార్టీని నడపగలరని జగన్‌కు అర్థమైంది
- శిఖరం లాంటి నేతను జైల్లో చూసి బాధ కలిగినా ఆయన ఆత్మవిశ్వాసం చూశాక చాలా ధైర్యం వచ్చింది
- టీడీపీ అధినేతతో ములాఖత్ అనంతరం మీడియాతో మాట్లాడిన పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్

4

## అసలే సైకో.. పిచ్చికూడా బాగా ముదిరింది

**చంద్రబాబు అరెస్ట్‌పై జగన్ వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన ఆనంద్ బాబు**

- చంద్రబాబు అరెస్ట్ పై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాల నుంచి తప్పించుకోవడానికే జగన్ నంగనాచి కబుర్లు
- తల్లి, చెల్లిని తరిమేసి.. బాబాయ్ ని చంపి బాత్రూమ్ లో పడుకోబెట్టడమేనా విశ్వసనీయత?

5

# ఏపీ హేట్స్ జగన్!

## ప్రజలందరి మాటా ఇదేనన్న బొండా ఉమా

- ముఖ్యమంత్రి వై ఏపీ నీడ్స్ జగన్ అంటుంటే.. ఇక భరించలేం అని జనం అంటున్నారు
- ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి పేదల జీవితాలు తలకిందులైతే.. రాష్ట్రం రావణ కాష్టమైంది
- తాను పేదవాడిని, దళిత బంధువుని, బీసీల పెన్నిధిని అంటున్న జగన్ మాటలన్నీ ఎన్నికల జిమ్మిక్కులే
- గతంలో జగన్ 'నువ్వే మా నమ్మకం జగనన్న' అంటే ప్రజలు 'నిన్ను నమ్మం జగనన్న' అన్నారు
- గడపగడపకు అంటే జనం ఛీకొట్టారని ఇప్పుడు జగన్ బస్సు యాత్రలు అంటున్నాడు
- జగన్ పొర్లు దండాలయాత్ర చేసినా ప్రజలు అతన్ని, వైసీపీని నమ్మరు

అమరావతి: నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని అవినీతి కూపంగా మార్చి, పేదల జీవితాలను తల్లకిందులు చేసిన జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని, అందుకే ఏపీ జనమంతా 'వుయ్ హేట్స్ జగన్' అని నినదిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి, మంత్రులు, వైసీపీ నేతలు మొన్నటి వరకు నువ్వే మా నమ్మకం జగనన్న అని అంటే ప్రజలేమో మేం 'నిన్ను నమ్మం జగనన్న' అన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి... ఆయన పరివారం 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కొత్త స్లోగన్ మొదలెడితే.. ఏపీ ప్రజలంతా మూకుమ్మడిగా 'వుయ్ హేట్స్ జగన్' అంటున్నారు. జగన్‌రెడ్డి డబ్బు పిచ్చితో తమ జీవితాలు తలకిందులు అయ్యాయని, అతని కక్షలు.. కుట్రలతో రాష్ట్రానికి భవిష్యత్తే లకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ జనరల్ బాడీ సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలే. ప్రజల రాజధాని అమరావతిని నాశనం చేసిన జగన్ రెడ్డి.. నాలుగున్నరేళ్లలో ఒక్క రాజధానిలో కనీసం రోడ్లు కూడా వేయలేని అసమర్థుడు మూడు రాజధానులు కడతాడా? ఈ నాలుగున్నరేళ్లలో జగన్ రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇటుకవేసి ఒక్క నిర్మాణం చేశాడా? ఒక్క ప్రాజెక్ట్ పూర్తి చేసి.. ఒక్క ఎకరాకైనా నీళ్లిచ్చాడా? నమ్మి ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి పేదల జీవితాలను తలకిందులు చేశాడని బొండా ఉమా మండిపడ్డారు.

### నాలుగేళ్లలో రూ.10.50 లక్షల కోట్ల అప్పులు. 8లక్షల కోట్లకు లెక్కలు చెప్పని జగన్

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి, నాలుగేళ్లలో రూ.10.50 లక్షల కోట్ల అప్పులు తెచ్చాడు. రూ.2.35 లక్షల కోట్లు డీబీటీ ద్వారా ప్రజలకు ఇచ్చానని గొప్పలు చెబుతున్న జగన్ రెడ్డి మిగిలిన రూ.8లక్షల కోట్లు ఏమయ్యాయో ఎందుకు చెప్పడు? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఆదుకోవడానికి వర్గాల వారీగా టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్లను, వాటికి కేటాయించిన వేల కోట్ల రూపాయలను జగన్ రెడ్డి నీరుగార్చాడు. అధికారంలోకి వచ్చీ రాగానే అన్ని కార్పొరేషన్లు మూయించేసి, ఆయా వర్గాల ప్రజల నోట్లో మట్టికొట్టాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన 125కు పైగా పథకాలను రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిపోతాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.1,14,000 కోట్లు దారి మళ్లించిన ఘనుడు జగన్ రెడ్డి. ఒక్కసారి ముఖ్యమంత్రిగా ఉండి ఇంత తక్కువ సమయంలో భారతదేశంలో అన్నివర్గాల ప్రజల్ని మోసం చేసిన ఏకైక వ్యక్తిగా కూడా జగన్ రికార్డు ల్లో నిలుస్తాడని బొండా ఉమా దుయ్యబట్టారు.

### బస్సుయాత్ర కాదు.. పొర్లు దండాల యాత్ర చేసినా జగన్‌ను ప్రజలు నమ్మరు

విద్య, వైద్య రంగాల గురించి ముఖ్యమంత్రి గొప్పలు చెప్పడం తప్ప.. వాస్తవంలో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచ



లేదు, వైద్య సిబ్బందిని నియమించలేదు గానీ..జగనన్న సురక్షతో ప్రజల్ని ఉద్ధరిస్తానని డబ్బాలు కొడుతున్నాడు. నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఎక్కడైనా, ఎలాంటి కొర్రీలు లేకుండా ఆరోగ్యశ్రీ అమలవుతోందని జగన్ చెప్పగలడా? ఆరోగ్య శ్రీ చికిత్సల బిల్లులను ఎప్పటికప్పుడు వైసీపీ ప్రభుత్వం సక్రమంగా ఆసుపత్రులకు చెల్లిస్తోందా? చంద్రబాబు హయాంలో వందలాది జబ్బులకు నాణ్యమైన వైద్యసేవలు అందించిన కార్పొరేట్ ఆసుపత్రులన్నీ నేడు జగన్ దయతో ఆరోగ్యశ్రీ అంటేనే హడలెత్తుతున్నాయి. నాడు-నేడు పేరుతో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాథమిక పాఠశాలల్ని లేకుండా చేశాడు. పబ్లిసిటీ పిచ్చితో పాఠశాలలకు రంగులేసి.. విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపాడు. గడపగడపకు అని ప్రజల ముందుకు వెళ్తే ఛీకొట్టారనే జగన్..ఇప్పుడు కొత్తగా బస్సుయాత్ర అంటున్నాడు. బస్సులో ఉండి చేతులూపితే ప్రజలు నమ్ముతారని అనుకుంటు న్నాడు. జగన్ పొర్లు దండాల యాత్రచేసినా ప్రజలు అతన్ని.. అతని పార్టీని నమ్మరు. ఇవన్నీ భరించాకే ప్రజలంతా ఒకే మాట అంటున్నారు.. 'వుయ్ హేట్స్ జగన్' అని బొండా ఉమా స్పష్టం చేశారు.

### జగన్ పేదవాడైతే... ఏడీఆర్ సర్వేపై ఏం సమాధానం చెబుతాడు?

తాను పేదవాడిని అంటున్న జగన్‌రెడ్డి ఏడీఆర్ సర్వేపై ఏం సమాధానం చెబుతాడు? దేశంలోని ముఖ్యమంత్రులందరికంటే జగన్మోహన్‌రెడ్డే అత్యంత ధనవంతుడని తేల్చిన ఏడీఆర్ నివేదిక ముఖ్యమంత్రికి కనిపించడం లేదా? దేశంలో మొత్తం 29 రాష్ట్రాలుంటే.. 28 మంది ముఖ్యమంత్రుల వద్ద ఉన్న సంపద కంటే జగన్ రెడ్డి సంపదే ఎక్కువని ఒక పక్క చెబుతుంటే.. తానే పేదవాడినని ఆయన చెప్పడం ప్రజలను వంచించడం కాదా? కేవలం ప్రజల్ని మోసగించడానికే తాను పేదవాడినంటున్నాడు. జగన్‌రెడ్డికి 60షెల్ కంపెనీలు ఉన్నది నిజంకాదా.. వేలాది ఎకరాల భూములు తన బినామీల పేరుతో ఉన్నది నిజం కాదా? బెంగళూరు, చెన్నై, ఇడుపులపాయ, హైదరాబాద్‌లలో వేల కోట్ల విలువైన రాజభవనాలు జగన్‌రెడ్డివి కావా? నాలుగున్నరేళ్లలో లక్షల కోట్లు కొట్టేసి అసొమ్ముని లండన్లో భద్రపరిచింది నిజం కాదా? ఇలాంటి వ్యక్తి పేదవాడా? ఇలాంటి కట్టు కథలతో ఇంకా ఎందరి గొంతులు కోస్తావు జగన్‌రెడ్డీ అని బొండా ఉమా ప్రశ్నించారు.

### జగన్‌కు దళితుల గురించి మాట్లాడే హక్కులేదు

దళితుడిని దారుణంగా చంపిన తన పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబుని తన పక్కన కూర్చోబెట్టుకునే జగన్‌రెడ్డికి దళితుల గురించి మాట్లాడే హక్కులేదు. నాలుగున్నరేళ్లలో దళితులే లక్ష్యంగా దాడులు, వేధింపులు, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు జరిపించిన జగన్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకొని వాళ్ల ప్రస్తావన తెస్తున్నాడు? తన దుర్మార్గపు ప్రభుత్వంలో దగాపడిన ఒక్క దళిత కుటుంబాన్ని అయినా జగన్ ఆదుకున్నాడా అని బొండా ఉమా నిలదీశారు

### జగన్ రెడ్డి దుర్మార్గాలు, దోపిడీ, రాజకీయ కక్షతో రావణకాష్టంలా రాష్ట్రం

ఎన్నికలకు ముందు రాష్ట్రంలో సంపూర్ణంగా మద్యాన్ని నిషేధిస్తానని చెప్పిన జగన్.. నాలుగున్నరేళ్లలో తన డబ్బుపిచ్చితో కల్తీ మద్యం అధికధరకు అమ్మిస్తూ పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నది నిజం కాదా? తాళిబొట్లు తెగిన ఆడవాళ్లందరూ జగన్ జే బ్రాండ్ మద్యంతో రోడ్డున పడింది నిజం కాదా? తన డబ్బుపిచ్చితో ఇసుకను లూటీ చేసి నాలుగేళ్లలో రూ.40వేల కోట్లు దోచేసింది నిజం కాదా? 8సార్లు విద్యుత్‌ఛార్జీలు పెంచి రూ.50వేల కోట్లకు పైగా భారాన్ని ప్రజలపై మోపింది జగన్ కాదా? స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజంతో రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేసి, ఉన్న పరిశ్రమల్ని ఇతర రాష్ట్రాలకు తరిమేసి యువతకు ఉపాధి లేకుండా చేసింది ఈ ముఖ్యమంత్రి కాదా? చంద్రబాబు హయాంలో లక్షలకోట్ల పెట్టుబడులతో ఒప్పందాలుచేసుకున్న అనేక ప్రముఖ కంపెనీలు రాష్ట్రం వదిలి పారిపోయింది నిజం కాదా? నాలుగున్నరేళ్లుగా జగన్‌రెడ్డి అహంకారంతో, అధికార మదంతో సాగించిన దుర్మార్గాలు.. దుశ్చర్యలను భరించిన ప్రజలంతా విసిగి వేసారి 'ఏపీ హేట్స్ జగన్.. వుయ్ హేట్ జగన్' అని ముక్తకంఠంతో నినదిస్తున్నారు. జగన్‌రెడ్డి నాలుగేళ్లలో సాగించిన దుర్మార్గాలు, దోపిడీలు, రాజకీయ కక్షతో రాష్ట్రమే రావణ కాష్టమైంది. జగన్ లాంటి అవినీతి పరులు పాలకులు అయినందునే చంద్రబాబు లాంటి నిజాయితీపరులు జైలుకు వెళ్లాల్సిన దుస్థితి వచ్చింది. జగన్‌కు ప్రజల్ని ఓట్లు అడిగే అర్హతే లేదని బొండా ఉమా తేల్చి చెప్పారు.

### ఏ ఒక్క హామీని నెరవేర్చని ముఖ్యమంత్రిగా జగన్ రికార్డుల కెక్కాడు

పాదయాత్రలో గానీ... ఎన్నికల ప్రచారంలో గానీ జగన్‌రెడ్డి ప్రజలకు 600లకు పైగా హామీలిచ్చి... అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ కూడా నెరవేర్చని ముఖ్యమంత్రిగా రికార్డులకెక్కాడు. చంద్రబాబు రూ.2 వేలు ఇచ్చే పింఛన్‌ను తాను అధికారంలోకి వస్తే.. రూ.3వేలు చేస్తానన్న హామీని జగన్‌రెడ్డి నెరవేర్చాడా? నాలుగున్నరేళ్లలో రూ.3వేలు ఇవ్వడం చేతగాని అసమర్థుడు.. వచ్చే జనవరిలో పెంచుతానంటున్నాడు. రూ.1000లు పింఛన్ పెంచడానికి జగన్‌రెడ్డికి 5 ఏళ్లు పట్టింది. అమ్మఒడి, చేయూత, రైతు భరోసా, కాపు నేస్తం అన్నాడు. ఆయా పథకాలన్నీ నూటికి నూరుశాతం సమర్థవంతంగా అమలవుతున్నాయా? అసలైన అర్హులకు న్యాయం చేశానని జగన్‌రెడ్డి నిరూపించగలడా? తాను చెప్పిన నవరత్నాలనే పథకాలు ప్రతి 100 మందిలో 10శాతం మందికే అమలయ్యాయి. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే జగన్‌రెడ్డి చేసిన మోసాలకు అంతే ఉండదని బొండా ఉమా విమర్శించారు.

# సుప్రీంలో వాడి, వేడిగా వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ కేఎం జోసెఫ్ కొట్టివేసిన విషయాన్ని సాల్వే గుర్తుచేశారు. చట్టం, సవరణలను అన్వయించడానికి అనేక ఉదాహరణలను బెంచ్ ముందు ఆయన ఉంచారు. రఫేల్ కేసు ఆరోపణలు 2016కు సంబంధించినవి. 2019లో యశ్వంత్ సిన్హా పిటిషన్లపై తీర్పులు వచ్చాయి. చట్ట సవరణకు ముందున్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకునే 2019లో కేసు కొట్టేశారు. 1988 అవినీతి నిరోధక చట్టం ప్రకారం పోలీసులకు ఇన్వెస్టిగేషన్ జరిపే హక్కు ఉండదు. ఇన్వెస్టిగేషన్ అనేది పోలీసుల బాధ్యత మాత్రమే. అన్నిరకాల విధుల్లోని ప్రభుత్వ అధికారులకు సెక్షన్ 17ఏ తో రక్షణ లభించింది అని పేర్కొన్నారు.

### ఈ కేసు మూలంలోనే దోషముంది..

వివిధ రాష్ట్రాల హైకోర్టుల తీర్పులను ఈ సందర్భంగా సాల్వే ప్రస్తావించారు. పూర్వ అంశాలకు కూడా వర్తించేలా వచ్చిన తీర్పులను ఆయన ఉదహరించారు. స్పందించిన జస్టిస్ అనిరుద్ధ బోస్.. సుప్రీం కోర్టులో తీర్పులు ఉన్నప్పుడు మిగిలిన హైకోర్టుల తీర్పుల ప్రస్తావన అవసరం లేదన్నారు. ఈ పరిణామాలన్నింటి ప్రకారం కేసునమోదుకు గవర్నర్ ముందస్తు అనుమతి తప్పనిసరి అని సాల్వే వాదించారు. ఈపరిణామాలను చూస్తే చంద్రబాబుపై ఆరోపణల విచారణకు కచ్చితంగా ముందే గవర్నర్ అనుమతి తప్పనిసరి అని చెప్పారు. 2011లో జరిగిన దేవిందర్ పాల్‌సింగ్ బుల్లర్ కేసును ఈ సందర్భంగా హరీశ్ సాల్వే ప్రస్తావించారు. కేసు ప్రారంభం చట్ట నిబంధనలకు అనుగుణంగా లేకపోతే తర్వాత పరిణామాలేవీ చట్టబద్ధం కావని బుల్లర్ కేసులో తీర్పు వచ్చింది. ప్రారంభమే చట్టబద్ధం కానప్పుడు కేసు మూలాన్నే తిరస్కరించాల్సి ఉంటుంది. ఈ కేసు మూలంలోనే దోషం ఉన్నందున బుల్లర్ కేసును పరిగణనలోకి తీసుకోవాలని బలంగా కోరుతున్నా.స్కిల్ కేసులో చంద్రబాబుపై నమోదైన ఎఫ్ఐఆర్ చట్టబద్ధం కాదు. దాన్నే సవాల్ చేస్తున్నా. అన్నీ కలిపేసి ఒక ఎఫ్ఐఆర్‌ను రూపొందించారు. అందులో ఎక్కడా చంద్రబాబు పేరు లేదు అని హరీశ్ సాల్వే వాదించారు.

### రాజకీయ ప్రతీకార చర్యగా చూడకూడదు: రోహత్గీ

2018కి ముందు విచారణ కొంతవరకు జరిగి నిలిచిపోయిందని.. అంతమాత్రాన విచారణ జరగనట్లు కాదని సీఐడీ తరపున ముకుల్ రోహత్గీ వాదించారు. 2018 మేలో మెమో దాఖలు చేశారు. అందులో తగిన వివరాలు ఉన్నాయి. మెమోకు సంబంధించిన డాక్యుమెంట్లన్నీ బెంచ్ ముందు ఉంచుతున్నాం. విచారణ ముగిశాక పత్రాలు ఇచ్చామన్న దానిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. చట్టసవరణకు ముందున్న నేరం కాబట్టి 17 ఏ వర్తించదు అని రోహత్గీ తన వాదనలు వినిపించారు.

ఈ సమయంలో జస్టిస్ బేలా ఎం.త్రివేది స్పందిస్తూ అవినీతి నిరోధక చట్టం అమలు కానప్పుడు మిగిలినవేవీ పరిగణనలోకి తీసుకోవద్దని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోరారని.. ఆ చట్టమే వర్తించనప్పుడు అసలు కేసు మూలాల నుంచి కొట్టేయాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు చెబుతున్నారన్నారు. అనంతరం మళ్లీ రోహతీ వాదనలు వినిపిస్తూ అవినీతి నిరోధక చట్టం వర్తించనపుడు ఐపీసీ సెక్షన్ 420 కింద కేసును పరిగణనలోకి తీసుకోవాలి. సెక్షన్ 420 పరిగణనలోకి తీసుకోవాలంటే అవినీతి నిరోధక చట్టం వర్తించదని కాదు. అనేక రకాలనేరాలు కలగలసి ఉన్నప్పుడు స్పెషల్ జడ్జికి విచారణాధికారం ఉంటుంది. అవినీతి నిరోధక చట్టం వర్తించదు అనుకున్నప్పుడు ఇతరచట్టాలకు అనుగుణంగా విచారణజరపాలి. నేరం ఎప్పుడు జరిగిందో.. అప్పటి చట్టంప్రకారమే విచారణ జరపాలి. 17 ఏ ప్రకారం ప్రిలిమినరీ ఎంక్వయిరీ చేయొచ్చు అని చెప్పారు.

17ఏ ప్రకారం ఎంక్వయిరీ, ఇంక్వయిరీ, ఇన్వెస్టిగేషన్ దేనికీ అవకాశం లేదని బెంచ్ పేర్కొనగా.. ప్రజా ప్రయోజన నిర్ణయాలు తీసుకుని వ్యక్తి ప్రయోజనాలకు అవకాశం కల్పిస్తే దానికి 17 ఏ ఎలా వర్తిస్తుంది? అని రోహత్గీ వాదించారు. నేరం జరిగిన సమయంలో ఉన్న చట్టమే అమల్లోకి వస్తుంది" అంటూ గతంలో ఇచ్చిన తీర్పును ముకుల్ రోహత్గీ ఉదహరించారు. అనంతరం విచారణను ఈ నెల 13వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది.

### న్యాయమూర్తి ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయిన రోహత్గీ

17 ఏ నేరానికి వర్తిస్తుందా? నిందితులకు వర్తిస్తుందా? అని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. 2018లో విచారణ ప్రారంభించినప్పుడు ఏమి కనిపెట్టారు ? అని ప్రశ్నించారు. అవినీతికి సంబంధించిన సెక్షన్ అమలు కాకపోతే మిగతా సెక్షన్స్ కింద ప్రత్యేక కోర్టు విచారించవచ్చా? మిగతా సెక్షన్‌ల కింద పెట్టిన కేసులు చెల్లుతాయా.. లేదా అని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. ఈ ప్రశ్నల్లో వేటికీ కూడా ముకుల్ రోహత్గీ సరైన సమాధానం ఇవ్వకపోవడం గమనార్హం.

## బీసీల నోరునొక్కడమే జగన్‌రెడ్డి లక్ష్యమా?

- ఏపీ హేట్స్ జగన్ అంటూ మండిపడ్డ అచ్చెన్నాయుడు
- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపై వరుస కేసులు బనాయించిన బీసీల ద్రోహి జగన్‌రెడ్డి అని విమర్శ



అమరావతి: బీసీల గొంతు నొక్కడమే జగన్‌రెడ్డి లక్ష్యమా అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలపై దాడులతో అరాచకాన్ని సృష్టిస్తున్న జగన్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నందుకు టీడీపీ నేత, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మంగళవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు విమర్శించారు. వరుస కేసుల నమోదుతో వేధింపులకు గురిచేస్తూ జగన్మోహన్‌రెడ్డి పెత్తందారీ తనం మరొకసారి రుజువు చేసుకున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసన తెలిపినందుకు అక్రమ కేసు పెట్టడం హేయం. అన్ని కేసుల్లోనూ కాలవనే మొదటి ముద్దాయిగా చేరుస్తున్నారు. శాంతియుత నిరసనలపై పోలీసులు కావాలనే కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారు. రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా రెండు గంటలపాటు ట్రాఫిక్ ఆపేసి మరీ చిందులేసిన వైసీపీ కార్యకర్తలపై ఎలాంటి చర్యలుతీసుకోలేదు. చట్టం అందరికీ సమానమైనప్పుడు కేవలం ప్రతిపక్ష నాయకులపై కేసులెందుకు పెడుతున్నారు. ఆదివారం అర్ధరాత్రి రాయదుర్గం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న టీడీపీ దీక్షా శిబిరాన్ని బలవంతంగా ఖాళీ చేయించారు. ప్రతిపక్ష పార్టీలు ఎటువంటి కార్యక్రమానికి పిలుపునిచ్చినా వెంటనే ముందస్తు అరెస్టులు చేయటం పోలీసులకు పరిపాటిగా మారింది. చట్టాన్ని జగన్‌రెడ్డి చుట్టంలా వాడుకుంటూ కొంత మంది పోలీసులను వైసీపీ ప్రైవేటు సైన్యంలా మార్చుకొని అరాచకానికి పాల్పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే స్వేచ్ఛ లేదు. ఆఖరికి బీసీలు గాలి పీల్చాలన్నా జగన్ రెడ్డి పర్మిషన్ కావాలంటారేమో? ఇంతటి నిరంకుశత్వ పాలనకు చరమ గీతం పాడే తరుణం ఆసన్నమైంది. జగన్‌రెడ్డి అరాచకాన్ని బడుగు బలహీన వర్గాలు భరించలేక పోతున్నారు. ఏపీ నీడ్స్ జగన్ కాదు ఏపీ హేట్స్ జగన్ అని ప్రజలు పిలుపునిస్తున్నారు. జగన్ రెడ్డికి జనానికి జరగబోవు ఎన్నికల కురుక్షేత్రంలో వైసీపీ పాలన అంతం ప్రజల పంతంగా సాగనుంది. ఈ ఐదేళ్ల రాష్ట్రంలో ఒక చీకటి అధ్యాయంలా ముగియనుందని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

## ఐఆర్ఆర్ కేసులో బెయిల్ కోసం చంద్రబాబు పిటిషన్

అమరావతి: అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్) కేసులో బెయిల్ కోసం టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్ర హై కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు చంద్రబాబు తరఫున న్యాయవాదులు మంగళవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం వాదనలు వింటామని న్యాయస్థానం తెలిపింది.

**పీటీ వారెంట్లపై విచారణ వాయిదా**

మరోవైపు చంద్రబాబుపై ఏసీబీ కోర్టులో సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లపై విచారణ కూడా మంగళవారం జరగలేదు. ఏసీబీ కోర్టు జడ్జి సెలవులో ఉండటంతో విచారణ జరగలేదు. ఈ పీటీ వారెంట్లపై బుధవారం విచారణ జరిగే అవకాశం ఉంది.

## ఆరున్నర గంటలపాటు...

# అన్నీ సంబంధం లేని ప్రశ్నలే

అందులో ఇన్నర్ రింగ్ రోడ్డుకి సంబంధించిన ప్రశ్న ఒక్కటి మాత్రమే ఉందన్నారు. మంత్రినయ్యాక భూముల లేఅవుట్ పై ఇచ్చిన ఓ జీవో గురించి తప్ప ఇన్నర్ రింగ్ రోడ్డు గురించి ప్రశ్నలు అడగలేదని తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో మేం అవినీతికి పాల్పడ్డామని గానీ, మా కుటుంబం లబ్ది పొందింది అని గానీ ఎలాంటి ఆధారాలను సీఐడీ వాళ్లు నా ముందు పెట్టలేదు అని లోకేశ్ వివరించారు. తమను అడ్డుకునేందుకు దొంగ ఎఫ్ఐఆర్ లు రూపొందిస్తూ ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. మీరు ఏం చేస్తుంటారు? హెరిటేజ్‌లో పని చేసినప్పుడు మీ హోదా ఏంటి? ప్రభుత్వంలో మీరు ఏ బాధ్యతలు నిర్వహించారు? ఇటువంటి గూగుల్ లో దొరికేవన్నీ తనని విచారణాధికారులు అడిగారన్నారు. తన ముందు ఈ కేసుకి సంబంధించిన ఎలాంటి ఆధారాలు పెట్టలేదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతిపక్షమైనా, ప్రజలనైనా కక్ష సాధించడం అలవాటుగా మారిందన్నారు. పోలవరం ఎందుకు పూర్తి చేయలేదని, యువతకి ఉద్యోగాలు ఎందుకు కల్పించలేదని నిలదీసినందుకే ఆధారాలు లేని కేసులో అక్రమ అరెస్టు చేసి చంద్రబాబుని జైలులో వేశారన్నారు. ఇది ముమ్మాటికీ కక్షసాధింపు చర్యేనన్నారు. తాను యువగళం పాదయాత్ర ద్వారా అరాచక సర్కారుపై ప్రజల్ని చైతన్యపరుస్తుంటే... ఇదిగో ఇలా తప్పుడు కేసుతో యువగళం ఆగిపోయేలా చేశారని మండిపడ్డారు. ఈ తప్పుడు కేసులన్నీ ప్రజల్లో ఉంటోన్న తెలుగుదేశం పార్టీని కట్టడి చేయదానికి.. నేను, చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకునే కుట్రల్లో భాగమేనన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇంకా కొన్ని ప్రశ్నలు ఉన్నాయని దర్యాప్తు



అధికారి నాతో చెప్పారు. బుధవారం నేను చాలా బిజీ... ఆ ప్రశ్నలేవో ఇప్పుడే అడగండి... ఎంత సమయం అయినా ఉంటాను అని బదులిచ్చాను. కానీ సీఐడీ అధికారులు అందుకు అంగీకరించలేదు. బుధవారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలంటూ అక్కడికక్కడే నోటీసులు ఇచ్చారు అని లోకేశ్ వెల్లడించారు. ఉదయం 10గంటలకు హాజరు అవుతానని స్పష్టం చేశారు. తప్పుచేయనప్పుడు తానెందుకు భయపడాలని ప్రశ్నించారు. నేను మాట్లాడడం అయిపోయింది... మీడియా మిత్రులు ఏవైనా ప్రశ్నలు అడగొచ్చని లోకేశ్ పేర్కొనగా, ఓ రిపోర్టర్ స్పందించారు. సిట్ కార్యాలయంలో సీఐడీ అధికారుల ప్రశ్నలకు లోకేశ్ నీళ్లు నమిలారంటూ కొన్ని టీవీ చానళ్లలో ప్రసారమయ్యాయి అని ఆ రిపోర్టర్ అడిగారు. వెంటనే బదులిచ్చిన లోకేశ్... తనముందున్న మూడు టీవీ చానల్ మైక్ లు (టీవీ9, ఎన్టీవీ, సాక్షి) అందుకుని వీటు తప్ప ఇంకెవరైనా ఆ వార్తను ప్రసారం చేసి ఉంటే చెప్పండి అని తిరిగి ప్రశ్నించారు. దాంతో అక్కడున్న అందరూ నవ్వేశారు. విచారణ ముగిశాక దర్యాప్తు అధికారి... థాంక్యూ ఫర్ కోఆపరేటింగ్ అన్నారు... దానర్థం విచారణకు సహకరించాననే కదా... వారడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాను కాబట్టే ఆయన ఆ మాట అన్నారు కదా అని లోకేశ్ వివరించారు. చంద్రబాబు అరెస్ట్ తో తనకు సంబంధం లేదని సీఎం జగన్ పేర్కొన్నారంటూ ఓ మీడియా ప్రతినిధి లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు లోకేశ్ స్పందిస్తూ... సీఐడీ ముఖ్యమంత్రి కింద పనిచేస్తోందా..లేదా, ఏసీబీ ఎవరికి రిపోర్టు చేస్తుంది? సహజంగానే ముఖ్యమంత్రికి కొంచెం అవగాహన తక్కువ... ఆయను డీజీపీ వద్ద పాఠాలు చెప్పించుకోమనండి అంటూ లోకేశ్ వ్యంగ్యం ప్రదర్శించారు.



## బాండ్ల వేలం ద్వారా మళ్లీ రూ. 450 కోట్ల అప్పు

### ఏడు నెలల్లో రూ. 67 వేల 500 కోట్ల రూపాయలు అప్పుతో ఏపీ రికార్డు

### 10 దాటినా పడని జీతాలు, పెన్షన్లు

అమరావతి:ఏపీ ప్రభుత్వం మంగళవారం మళ్లీ రూ.450 కోట్ల అప్పుతెచ్చింది. రిజర్వు బ్యాంకులో బాండ్ల వేలంద్వారా 15 సంవత్సరాలకు గానూ 7.67శాతం వడ్డీతో జగన్ సర్కారు అప్పు తీసుకుంది. ఈ అప్పుతో ఇప్పటివరకు ఎఫ్ఆర్‌బీఎం కింద ఏపీ రుణం రూ.44వేల 500 కోట్లకు చేరింది. ఇవి కాకుండా, మరో రూ.23వేల కోట్లు కార్పొరేషన్‌ల ద్వారా ప్రభుత్వం అప్పు తెచ్చింది. ఏడు నెలల్లో 67వేల 500 కోట్ల రూపాయలు అప్పు తెచ్చి ఏపీ ప్రభుత్వం రికార్డు సృష్టించింది. ఉన్న బ్యాలెన్స్ మొత్తాన్ని సర్కార్ ఊడ్చేసింది. మళ్లీ కొత్త రుణ పరిమితి ఇస్తేనే ఏపీ ప్రభుత్వానికి బాండ్ల వేలానికి అనుమతి ఉంటుంది. ఇలాఉంటే అక్టోబర్ 10వ తేదీ దాటినా ఇంకా జీతాలు పడలేదని ఏపీ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెలలో ఇంకా పూర్తి స్థాయిలో పెన్షన్లు, జీతాలు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పు కోసం జగన్ సర్కార్‌వేటలో ఉంది. 450కోట్లు అప్పు తెచ్చినా ఖజానాకు ఇంకా నగదు రాలేదు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ వద్ద ఓడీ, వేస్ అండ్ మీన్స్ కింద 5వేల కోట్లు అప్పుజేసింది. దీంతో జీతాలు, పెన్షన్ల కోసం ఏపీ ప్రభుత్వం దీర్ఘాలోచనలు చేస్తోంది. ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు కోసం ప్రతి నెల 5వేల 500కోట్లను ఏపీ ప్రభుత్వం వెచ్చిస్తోంది. 10వ తేదీ వరకూ మూడు వేల 500 కోట్లు మాత్రమే జగన్ సర్కార్ జమచేసింది. దీంతో చాలా మంది పెన్షనర్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు, పెన్షన్లు పడలేదు. పెన్షనర్లు నగదురాక వృద్ధులు అల్లాడిపోతున్నారు.









# కృష్ణా జలాలపై పోరాడాలి

## చంద్రబాబు సూచించారన్న పయ్యావుల

- చంద్రబాబును జైల్లో పెట్టి బలహీన పరచాలనే జగన్ కుట్ర ఫలించలేదు
- కక్షతోనే అక్రమ కేసు పెట్టారని ప్రపంచమంతా నమ్ముతోంది
- జనం ఏపీ హేట్స్ జగన్ అంటున్నారు
- చంద్రబాబు జైల్లో ఉన్నా పార్టీని నడపగలరని జగన్‌కు అర్థమైంది
- శిఖరం లాంటి నేతను జైల్లో చూసి బాధ కలిగినా ఆయన ఆత్మవిశ్వాసం చూశాక చాలా ధైర్యం వచ్చింది
- టీడీపీ అధినేతతో ములాఖత్ అనంతరం మీడియాతో మాట్లాడిన పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్




రాజమహేంద్రవరం: సాగునీటి ప్రాజెక్టులను, సాగు నీటి రంగాన్ని ఈ ప్రభుత్వం నాశనం చేస్తోందన్న దాని పైనే టీడీపీ అధినేత చంద్రబాబు బాధపడుతున్నారని పార్టీ సీనియర్ నేత, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. కృష్ణా జలాల అంశంలో ప్రభుత్వ విధానంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరగనుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కృష్ణా జలాల కేటాయింపుల పునఃసమీక్ష అంశంపై పార్టీ గట్టిగా పోరాడాలని చంద్రబాబు సూచించారని కేశవ్ తెలిపారు.

రాజమహేంద్రవరంలోని కేంద్ర కారా గారంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుతో నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి, పయ్యావుల కేశవ్ మంగ ళవారం సాయంత్రం 4 గంటలకు ములాఖత్ అయ్యా రు. అనంతరం కారాగారం బయట పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. జైల్లో ఉన్న చంద్రబాబును కళ్లెదురుగా చూడగానే బాధేసింది. చేయని తప్పునకు శిక్ష అనుభవించడం విన్నాను.. కానీ ఇప్పుడు కళ్లారా చూశాను. శిఖరం లాంటి వ్యక్తిని అలా చూసే సరికి బాధ కలిగింది. కలిసిన వెంటనే క్షేమ సమాచారం,తన పరిస్థితి గురించి కాకుండా కృష్ణా జలాల అంశంపై చంద్రబాబు మాట్లాడారు. జైల్లో పెట్టి చంద్రబాబును బలహీనపర్చాలి అనే జగన్ పన్నాగం ఫలించలేదని ఆయన ప్రస్తావించిన అంశాలు చూసిన తరువాత అని పించింది.కృష్ణా జలాలపై పార్టీయంత్రాంగం గట్టిపోరా టం చేయాలని, అలసత్వం కూడదని చంద్రబాబు చెప్పారు. పార్టీ నేతలుగా ఎందుకు మీరు చొరవ చూప లేదని చంద్రబాబు ప్రశ్నించారు. కృష్ణాజలాల అంశం ప్రజలు, రాష్ట్రానికి తీవ్రమైన నష్టం కలిగించే చర్య అని చంద్రబాబు అన్నారు. కృష్ణాజలాల సమస్యలపై పార్టీ దృష్టిపెట్టాలని సూచించారు.

చంద్రబాబు మాటలు, ఆలోచనలు తన మంచిచెడ్డల గురించి కాకుండా ప్రజ ల కోసం సాగుతున్నాయంటే మానసికంగా ఎంత దృఢ ంగా ఉన్నారో అర్థమవుతోంది. జైల్లో పెట్టి ప్రత్యర్థులు రాజకీయంగా, మానసికంగా దెబ్బకొట్టాలని చూసినా చంద్రబాబు బలంగా తయారయ్యారు. రాష్ట్రంలో జరి గే పరిస్థితులను చంద్రబాబు అడిగి తెలుసుకుంటున్నా రు. పార్టీకి దిశానిర్దేశం చేయటంతో పాటు... ప్రజల సమస్యలపై పోరాటం ఆపొద్దని చెప్పారు. నన్ను జైల్లో పెడితే పెట్టారు.. కానీ ప్రజల సమస్యలపైనే మీ పోరా టం ఉండాలని సూచించారు.చంద్రబాబు తనపై కేసుల గురించి ఆందోళన చెందడం లేదు... రేపు కాకపోతే మరొకరోజైనా బయటకు వస్తానన్న ఆలోచనలో ఉన్నా రు. పార్టీ, రాష్ట్రం అనే ఆలోచనలోనే చంద్రబాబు ఉన్నారు. చంద్రబాబులో ఉన్న నమ్మకం చూశాక మాలోనూ ధైర్యం వచ్చింది.

### చంద్రబాబును కట్టడి చేయాలన్న కుట్రతోనే అక్రమంగా కేసులు

రాయలసీమ నుండి ఉత్తరాంధ్ర వరకూ ఏ ప్రాజెక్టు నూ ఈ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లలేదు. ఈ విష యంలో చంద్రబాబు పోరాడుతుంటే అరెస్టు చేశారని పయ్యావుల కేశవ్ అన్నారు. చంద్రబాబు పోరాటానికి వస్తున్న ప్రజా స్పందనచూసి అంగళ్లలో అల్లర్లు సృష్టిం చి కేసు పెట్టారు. తర్వాత నంద్యాలలో వేరే కేసులో ఆయనను అరెస్టు చేశారని కేశవ్ అన్నారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందడం వల్లే చంద్రబాబును కట్టడి చేయాలన్న ఆలోచనతో అక్రమం గా ప్రభుత్వం కేసులు పెట్టింది.

రాజకీయ కుట్రతోనే చంద్రబాబు అరెస్టు అన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారు. జగన్ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు అక్రమకేసులు పెడుతున్నారు. టీడీపీ నాయకత్వాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. ఎన్నికలకు 6 నెలలకు ముందు కేసులు పెట్టడాన్ని చూస్తే సమస్యలు సృష్టించేందుకే అన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. చంద్రబాబుపై పెట్టిన కేసులు నిజమైనవని ప్రజలు నమ్మడం లేదు. 54 దేశాల్లో చంద్రబాబుకు మద్దతుగా ర్యాలీలు, కార్య క్రమాలు జరిగాయి. తప్పుచేసిన వ్యక్తి వెనక తిరగడా నికి భయపడే ఈరోజుల్లో..చంద్రబాబును అరెస్టు చేశా క వేలాది మంది ఆయన వెంట నడుస్తున్నారు. టీడీపీ మరింత పటిష్టంగా తయారైంది.. ఎన్నికల్లో బలంగా పోరాడతాం అని కేశవ్ అన్నారు.

వై ఏపీ నీడ్స్ జగన్ అని ప్రచారం మొదలు పెట్టార ని... ప్రజలు కూడా వై అనే అడుగుతున్నరని పయ్యా వుల అన్నారు. పోలవరం ముంచినందుకు, జాబ్ కేలం డర్ ఇవ్వనందుకు, రైతులను మట్టిలో కలిపినందుకు, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందుకు వై ఏపీ నీడ్స్ జగన్ అంటున్నారా? అన్ని ప్రశ్నించారు. ప్రజలు ఏపీ హేట్స్ జగన్ అంటున్నారు. వై జగన్ అనే స్లోగన్ ద్వారా తన పై తానే జగన్ అనుమాన పడుతున్నారని కేశవ్ అన్నారు.

### చంద్రబాబు లోపలున్నా జగన్‌కు భయమే

ప్రతిపక్ష నేతలపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి అందరినీ వాటిల్లో తీరికలేకుండా ఉండేలా చేయ డమే జగన్ లక్ష్యం అని కేశవ్ అన్నారు. చంద్రబాబు అరెస్టు తనకు తెలియదని జగన్ అంటే నమ్మడానికి చంటిబిడ్డలు కూడా సిద్ధంగా లేరు. చంద్రబాబును ఎందుకు అరెస్టు చేశారో స్కూలు పిల్లాడిని అడిగినా కక్షతోనే చేశారని చెప్తాడు.

చంద్రబాబు లోపల ఉన్నా రాష్ట్రాన్ని నడిపించగలడన్న నమ్మకం జగన్ లో ఉంది. అందుకే చంద్రబాబు లోపలున్నా..బయటున్నా ఒకటే అని జగన్ భయపడుతున్నారు అని కేశవ వివరించారు. పవన్ కళ్యాణ్ పైనా మానసిక దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎవరికి ఎవరంటే భయమో వైసీపీ నేతల మాటలు చూస్తే తెలుస్తుంది. టీడీపీ, పవన్ కళ్యాణ్ తప్ప మరో అంశమే వైసీపీ నేతలు ఎత్తడం లేదు. జైల్లో చంద్రబాబు భద్రతపై చర్యలు తీసుకోవాలి..దీనిపై కేంద్రాన్ని, న్యాయస్థానాన్ని కోరుతాం అని పయ్యావుల కేశవ్ అన్నారు.

# ఎవరు నిజమైన పెత్తందారో ప్రజలకు బాగా తెలుసు: కొల్లు

- చంద్రబాబు అరెస్ట్‌పై జగన్ వ్యాఖ్యలు అతడి సైకోయిజానికి నిదర్శనం
- నాలుగున్నరేళ్లుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు తీరని ద్రోహం
- తప్పుదోవ పట్టించడానికే మరలా బస్సుయాత్రలంటున్నారు
- క్రీడాశాఖ నిధులపై కన్నేసి ఆడుదాం ఆంధ్రా పేరుతో నాటకాలు



అమరావతి: నాలుగున్నరేళ్లలో పేదలకు తీరని ద్రోహం చేసిన జగన్ రెడ్డి.. తాను పేదవాడినని, పేదల పక్షమని చెప్పడం అతనిలోని ఉన్మాదానికి నిదర్శనమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. వైసీపీ ప్రతినిధుల సమావేశంలో జగన్ వ్యాఖ్యలు విన్నాక అతని కంటే పిచ్చివాడే నయమనిపించాడని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ సమయంలో తాను లండన్లో ఉన్నానని, అవినీతి జరిగింది కాబట్టే ప్రతిపక్షనేతను అరెస్ట్ చేశారని జగన్ చెప్పడం అతనిలోని సైకోయిజానికి నిదర్శనమన్నారు. టీడీపీ అధినేతను అన్యాయంగా జైలుకు పంపడంపై తెలుగు రాష్ట్రాలతో పాటు.. ప్రపంచవ్యాప్తంగా పెల్లుబుకుతున్న నిరసనల్ని తక్కువ చేసి చూపడానికే జగన్ తన పార్టీ సమావేశంలో పాతకథల్నే కొత్తగా వల్లేవేసే ప్రయత్నం చేశాడని రవీంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా నాలుగేళ్లుగా ఎలాంటి క్రీడలు నిర్వహించని జగన్ సిగ్గులేకుండా మరలా ఆడుదాం ఆంధ్రా పేరుతో నాటకాలు మొదలెట్టాడు. కేవలం క్రీడాశాఖలోని నిధుల్ని దోచుకోవడానికే జగన్ ఆడదాం.. పాడదాం అంటున్నాడు. నాలుగున్నరేళ్ల జగన్ పాలనలో బడుగు బలహీన వర్గాలను పూర్తిగా నాశనం చేసిన జగన్.. తాజాగా వైసీపీ సమావేశంలో చేపల వేటకు ముందు కొంగ జపం చేసినట్టు గా మరలా నా ఎస్సీలు.. నా బీసీలు.. నా మైనారిటీలంటున్నాడు. ఆయా వర్గాలన్నీ జగన్ తమకు చేసిన ద్రోహాన్ని బాగా గుర్తుపెట్టుకున్నాయని.. ఎప్పుడు జగన్‌కు బుద్ధి చెబుదామా అని ఎదురు చూస్తున్నాయని రవీంద్ర స్పష్టం చేశారు.

ఎవరు నిజమైన పెత్తందారో ప్రజలకు బాగా తెలుసు జగన్. ప్యాలెస్‌ల్లో ఉండే వాడు పేదవాడా.. లక్షల కోట్ల ప్రజల సొమ్ము కొట్టేసినవాడు పేదవాడా.. దేశంలోని ముఖ్యమంత్రులందరికంటే ధనవంతుడైన ముఖ్యమంత్రి పేదవాడా? చంద్రబాబుని జైల్లో పెట్టి, జగన్ పొందుతున్న వికృతానందాన్ని ప్రజలు గమనిస్తున్నారు. తన ధన దాహానికి ఇసుకను లూటీ చేస్తూ లక్షలాది కార్మికులను రోడ్డుపాలు చేసిన జగన్ పేదవాడా? కల్తీ మద్యాన్ని ఏరులై పారిస్తూ.. రాష్ట్రంలో వీధికో బెల్ట్ షాపు నడుపుతూ.. తన అక్రమ సంపాదనకోసం ఆడబిడ్డల తాళిబొట్లు తెంచుతున్న జగన్ ఆడబిడ్డల పక్షపాతా అని రవీంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు.

### నాసిరకం మద్యంతో ప్రజల ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసి ఇప్పుడు సురక్షతో వారిని కాపాడతాడా?

నాలుగున్నరేళ్ల పాటు ప్రజల్ని నాసిరకం మద్యానికి బానిసల్ని చేసి, వారి ఇళ్లు..ఒళ్లు గుల్ల చేసిన జగన్ రెడ్డి, ఇప్పుడు సురక్షతో వారిని కాపాడతాను అంటున్నాడు. కల్తీ మద్యానికి దాదాపు 40వేల మంది చనిపోయాక.. వారి కుటుంబాలన్నీ రోడ్డున పడ్డాక జగన్ కు పేదల ఆరోగ్యం గుర్తొచ్చిందా? ఆరోగ్యశ్రీ పేరుతో దండుకుంటున్నది కాక.. జగనన్న సురక్ష ద్వారా మరింత దోచేయాలన్నదే జగన్ ఆలోచన. బడుగు బలహీన వర్గాలను ఉద్ధరించానంటున్న జగన్ ...లక్షా 14వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయో సమాధానం చెప్పాలి. సామాజిక బస్సుయాత్ర ద్వారా మరలా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను తప్పుదోవ పట్టించాలన్నదే జగన్ దురాలోచన. నాలుగేళ్లలో తాను ఏర్పాటు చేసిన ఉత్తుత్తి కార్పొరేషన్లతో ఎందరికి, ఎలాంటి సాయం అందించాడో జగన్ చెప్పాలి. అన్నివర్గాల యువత విదేశాల్లో చదువుకోవాలనే సదుద్దేశంతో చంద్రబాబు తీసుకొచ్చిన విదేశీవిద్య పథకాన్ని రద్దుచేయడమేనా జగన్‌కు ఆయావర్గాలపై ఉన్న ప్రేమ? బీసీలకు గత ప్రభుత్వం అమలుచేసిన పథకాలను రద్దు చేసినందుకు మరలా బీసీలు జగన్ ను ఆదరించాలా? బీసీలకు చట్టసభల్లో దక్కాల్సిన దాదాపు 16 వేలకు పైగా పదవుల్ని లేకుండా చేయడమేనా జగన్ వారికి చేసిన న్యాయం?

ప్రజలపై పన్నులభారం మోపుతూ... అన్ని ధరలు పెంచడమేనా నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి సాధించిన ప్రగతి? ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలను అణగదొక్కేసి, వారికి దక్కాల్సిన సొమ్ముని.. ప్రయోజనాల్ని లేకుండా చేసినందుకు ప్రజలంతా మరలా జగన్ రాష్ట్రానికి కావాలని చెప్పాలా? ఏపీ నీడ్స్ జగన్ కాదు... ఏపీ హేట్స్ జగన్. ఇదే ప్రజలందరి మాట. వేలాదిమందిపై అక్రమ కేసులు.. ప్రజా నాయకుడిని జైలుకు పంపినందుకు మరలా జగన్ రాష్ట్రానికి కావాలా? దళితుల్ని చంపినవారిని అందలం ఎక్కిస్తున్నందుకు జగన్ మరలా రాష్ట్రానికి కావాలా? రాష్ట్ర ప్రజలంతా వియ్ డోంట్ నీడ్ జగన్‌మోహన్‌రెడ్డి, వియ్ హేట్ జగన్‌మోహన్‌రెడ్డి అంటున్నారని రవీంద్ర తేల్చి చెప్పారు.

చైతన్యరథం

# అసలే సైకో.. పిచ్చికూడా బాగా ముదిరింది

## చంద్రబాబు అరెస్ట్‌పై జగన్ వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన ఆనంద్ బాబు

- చంద్రబాబు అరెస్ట్ పై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాల నుంచి తప్పించుకోవడానికే జగన్ నంగనాచి కబుర్లు
- టీడీపీ లేకుండా చేయడం... చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపినంత తేలికకాదు
- ప్రత్యేక హోదా సాధిస్తానని చెప్పి, కేసుల భయంతో మోదీ, అమిత్ షా కాళ్లు పట్టుకోవడమేనా జగన్ విశ్వసనీయత?
- తల్లి, చెల్లిని తరిమేసి.. బాబాయ్ ని చంపి బాత్రూమ్ లో పడుకోబెట్టడమేనా విశ్వసనీయత?
- సొంత బాబాయ్ కూతురు రాష్ట్రంలో తనకు న్యాయం జరగదంటూ సుప్రీంకోర్టు తలుపు తట్టడమేనా జగన్ సాధించిన విశ్వసనీయత?
- తండ్రి చావుకి రిలయన్స్ సంస్థే కారణమని చెప్పి... ముఖ్యమంత్రి అయ్యాక అదే సంస్థ వైస్ చైర్మన్ కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడమేనా జగన్ విశ్వసనీయత?

అమరావతి: వైసీపీ ప్రతినిధుల సమావేశంలో జగన్ రెడ్డి మాట్లాడిందంతా పచ్చిబూటకమని, చంద్రబాబు అరెస్ట్ గురించి తనకు తెలియదంటూ వెకిలినవ్వు నవ్వినప్పుడే ముఖ్యమంత్రి విషస్వభావం బయటపడిం దని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షనేత అరెస్ట్ విషయం తనకు తెలియదంటున్న వ్యక్తి అసలు ముఖ్యమంత్రేనా అన్న అనుమానం కలుగుతోందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి వ్యాఖ్యలు విన్నాక ఆయన పిచ్చివాడా అనే సందేహం కలుగుతోందన్నారు. అదే నిజమైతే రాజ్యాంగం ప్రకారం మానసికంగా పరిపక్వత లేని వారు రాష్ట్రాన్ని పరిపాలించడానికి అనర్హులవుతారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, ప్రధాన ప్రతిపక్ష నేత అరెస్ట్ పై స్పందిస్తూ వెకిలిగా ఎత్తుకెళ్లారు అంటున్న ముఖ్యమంత్రిని గతంలో సీబీఐ వాళ్లు ఎలా ఎత్తుకెళ్లారో గుర్తుచేసుకుంటే మంచిది. ఎవరు ఎత్తుకెళ్తే 16 నెలలు జైల్లో ఉన్నాడో కూడా జగన్ ఆలోచించుకోవాలి. నేడు చంద్రబాబుని అరెస్ట్ చేసింది జగన్ ఆడించినట్టు ఆడే సీఐడీ అధికారులు. కానీ నాడు జగన్ ను అరెస్ట్ చేసి ఊచలు లెక్క పెట్టించింది కేంద్ర ప్రభుత్వ విచారణా సంస్థలైన సీబీఐ, ఈడీ అధికారులు. తన అధీనంలో పనిచేసే అధికారులు.. చంద్రబాబుని అరెస్ట్ చేసిన విషయం తనకు తెలియదని జగన్ చెప్పడం నిజంగా అతని మానసిక రుగ్మతకు నిదర్శనమని ఆనంద్ బాబు విమర్శించారు.

### తన ఇంట్లో.. ఒంట్లో లేని విశ్వసనీయత గురించి జగన్ మాట్లాడటం సిగ్గుచేటు

చంద్రబాబుకి విశ్వసనీయత లేదంటున్న జగన్ కు ఏ మాత్రం మాన, మర్యాదలు లేవని తేలిపోయింది. తన తండ్రి చనిపోయినప్పుడు ఆ చావుని రిలయన్స్ యాజమాన్యంపై నెట్టి, నాడు రాష్ట్రంలో తన పార్టీ వారితో జగన్ నానా రభస సృష్టించాడు. రిలయన్స్ పెట్రోలు బంకులు.. మాల్స్ పై దాడి చేయించాడు. అదే జగన్ తాను ముఖ్యమంత్రి అయ్యాక రిలయన్స్ సంస్థ అధిపతిని అక్కున చేర్చుకున్నాడు. రిలయన్స్ గ్రూప్ వైస్ చైర్మన్ అయిన పరిమల్ నత్వానీకి రాజ్యసభ పదవి ఇచ్చాడు. తాను చేసే తప్పుడు పనులకు లాబీయింగ్ చేస్తారనే రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ చెప్పిన నత్వానీకి జగన్ రాజ్యసభ సభ్యత్వం ఇచ్చాడు. రాష్ట్రంలోని పోర్టులు.. ఇతర ఆస్తుల్ని అప్పనంగా అదానీకి కట్టబెడుతున్నాడు.

తన ఇంట్లో, ఒంట్లో లేని విశ్వసనీయత లేని జగన్ .. ఎదుటివారి విశ్వసనీయత గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తోంది. తన తల్లి, చెల్లి ఎక్కడున్నారో.. వారి విషయంలో తన విశ్వసనీయత ఏమిటో జగన్ చెప్పాలి. సొంత బాబాయ్ ని దారుణంగా గొడ్డలిపోట్లకు బలి చేసిన జగన్‌కు విశ్వసనీయత బాగా ఉందా? బాబాయ్ కూతురు సునీత రాష్ట్రంలో తనకు న్యాయం జరగదని.. తన తండ్రిని హత్య చేసిన వారిని శిక్షించడం కోసం సుప్రీంకోర్టు వరకు ఎందుకెళ్లింది. ఆమె విషయంలో జగన్ విశ్వసనీయత ఏమైంది? రాష్ట్రానికి ప్రత్యేక హోదా సహా ఇతర నిధులు సాధిస్తానన్న జగన్ నేడు మోదీ, అమిత్ షా కాళ్ల దగ్గర తన విశ్వసనీయత నిరూపించుకుంటున్నాడు. తనపై ఉన్న కేసుల నుంచి బయట పడటానికి తన పార్టీకి చెందిన 30 మంది ఎంపీలను మోదీకి తాకట్టు పెట్టాడు. దబ్బు పిచ్చితో రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్మిస్తున్న జగన్ రెడ్డి సిగ్గు లేకుండా 98శాతం హామీలు నెరవేర్చానని చెబుతున్నాడు. మద్యం అమ్మకాలతో వేల కోట్లు సంపాదిస్తూ.. ఆడబిడ్డల తాళిబొట్లు తెంపుతూ తన ఖజానా నింపుకుంటున్నాడు. ఇసుక అమ్మకాలతో వేలకోట్లు కొట్టేస్తున్నాడు. జాబ్ క్యాలెండర్ అని చెప్పిన జగన్.. నాలుగున్నరేళ్లలో యువతకు ఎన్ని ఉద్యోగాలిచ్చాడో చెప్పాలి. యువత జీవితాల్ని నాశనం చేస్తూ.. తన సంపాదన కోసం వారిని డ్రగ్స్ , గంజాయికి బానిసల్ని చేయడమే ఈ ముఖ్యమంత్రికి ఉన్న విశ్వసనీయత. వారంలో రద్దు చేస్తానన్న సీపీఎస్ ను నాలుగున్నరేళ్లు అయినా రద్దు చేయకపోవడమే జగన్ విశ్వసనీయత. పోలవరం నిర్మాణంపై పూటకో అబద్ధం చెప్పి తప్పించుకోవడమే జగన్ రెడ్డి విశ్వసనీయత. అమరావతి నిర్మాణాన్ని నిలువునా పాతేసి, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయడమే జగన్ సాధించిన విశ్వసనీయత అని ఆనంద్ బాబు దుయ్యబట్టారు.



### ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాల నుంచి తప్పించుకోవడానికే జగన్ నంగనాచి కబుర్లు

తాను 16 నెలలు జైల్లో ఉన్నాడు కాబట్టి.. ఎలాగైనా చంద్రబాబుని జైల్లో పెట్టాలని జగన్ అధికారంలోకి వచ్చినప్పుడే అనుకున్నాడు. తాను అనుకున్నది చేసి ఇప్పుడు శునకానందం పొందుతున్నాడు. చంద్రబాబుని అక్రమంగా జైలుకు పంపినంత తేలిక కాదు జగన్ రెడ్డీ.. తెలుగుదేశం పార్టీ లేకుండా చేయడమంటే. చంద్రబాబు అరెస్ట్‌పై ప్రపంచవ్యాప్తంగా వ్యక్తమవుతున్న ప్రజావ్యతిరేకతతో జగన్ వెన్నులో వణుకు పుడుతోంది. తాను 16 నెలలు జైల్లో ఉన్నప్పుడు తల్లి, చెల్లి తప్ప దేశంలో ఒక్కరూ మాట్లాడలేదు.. ఎందుకంటే జగన్ అవినీతిపరుడని ప్రజలు నమ్మారు కాబట్టి. కానీ నేడు చంద్రబాబు అరెస్ట్ పై ప్రజల నుంచి రోజురోజుకీ ఆందోళనలు.. ఉద్యమాలు ఉధృతమవుతుంటే, వాటినుంచి తప్పించుకోవడానికి అరెస్ట్ విషయం తనకు తెలియదని జగన్ నంగనాచి కబుర్లు చెబుతున్నాడని ఆనంద్ బాబు విమర్శించారు

### నమ్మినవారినందరినీ నట్టేట ముంచిన జగన్

మాటల్లో నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అనే జగన్ నమ్మిన వారినందరినీ నట్టేట ముంచాడు. ఏ వర్గానికీ న్యాయం చేయకుండా.. ప్రజలను మోస గించాడు. రాజ్యాంగపరంగా దళితులకు దక్కాల్సిన ఫలాలు కూడా దక్కనీయకుండా చేస్తున్న ఈ ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో వాళ్లు తగిన సమాధానం చెబుతారు. దళితులకు అందాల్సిన రూ.30వేల కోట్ల సబ్ ప్లాన్ నిధుల్ని జగన్ దారి మళ్లించాడు. కార్పొరేషన్లు లేకుండా చేసి వారి స్వయం ఉపాధికి రావాల్సిన రుణాల్ని లేకుండా చేశాడు. తన స్వార్థ ప్రయోజనాలకోసం జగన్ రెడ్డి దళితుల్ని బిచ్చగాళ్లుగా మార్చాడని ఆనంద్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశాడు.

### చీపుర్లతో సమాధానం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

ముఖ్యమంత్రి ఇంట్లో కూర్చొని కార్యక్రమాలకు పిలుపునిస్తున్నాడు గానీ.. వైసీపీ వాళ్ల కు ప్రజల్లోకి వెళ్లడానికి ధైర్యం సరిపోవడం లేదు. జగన్, అతని పార్టీ వారికి చీపుర్లతో సమాధానం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. జగన్ కు ప్రజలతో పొత్తులేదు.. సంఘవిద్రోహ శక్తులు, నేరగాళ్లతోనే అతని పొత్తు. వాళ్లను అడ్డం పెట్టుకొనే వచ్చే ఎన్ని కల్లో ప్రజల్ని భయపెట్టి మరలా గెలవాలని చూస్తున్నాడు. జగన్ రెడ్డిని ఇన్నాళ్లు సైకో అంటున్నాం.. సైకోయిజానికి తోడు పిచ్చి బాగా ముదిరింది. జగన్ లాంటి పిచ్చికుక్కను, అతని కింద ఉండే వీధికుక్కల్ని తరిమి కొట్టడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు. చంద్రబాబుని జైల్లో పెట్టి జగన్ పొందుతున్న ఆనందం అంతా తాత్కాలికమే అని ఆనంద్ బాబు స్పష్టం చేశారు.

---

# కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు

- జగన్‌రెడ్డిపై టీడీపీ వ్యవసాయ స్టీరింగ్ కమిటీ ఆగ్రహం
- కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కుల కోసం టీడీపీ పోరాడుతుంది: మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

అమరావతి: కృష్ణా జలాల్లో హక్కులు కోల్పోతే రాష్ట్రం ఎడారిగా మారిపోతుందని టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల పునపరిశీలనపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు అధికారం కట్టబెట్టడంపై తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మంగళవారం వ్యవసాయ స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశం వివరాలను ఒక ప్రకటనలో మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. 25 మందికి 25 మంది ఎంపీలను ఇస్తే విభజన హామీలను నెరవేర్చడంతో పాటు ప్రత్యేక హోదా సాధిస్తామని జగన్ రెడ్డి ప్రగల్భాలు పలికారు.. నేడు 31 మంది ఎంపీలు ఉన్నా.. లాలూచీ, కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనా లను తాకట్టుపెడుతున్నారని స్టీరింగ్ కమిటీసభ్యులు మండి పడ్డారు. రాష్ట్రానికి మేలు చేయకపోగా మరింత నష్టం చేకూరుస్తున్నారన్నారు. తెలంగాణలో అస్తులు కాపాడు కోవడం కోసం లాలూచీ పడుతున్నారు. పోలవరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో జగన్‌రెడ్డి వైఫల్యాల ను టీడీపీ అధినేత చంద్రబాబు ఎండగట్టడం వల్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. నేడు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం జరుగుతోంది. కృష్ణా జలాల్లో హక్కులు కోల్పోతే రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ఆయకట్టు ప్రమా దంలో పడుతుంది. మిగులు జలాలపై అధికారం దిగువ రాష్ట్రాలకే ఉంటుంది. దీనిని పునసమీక్ష చేయడం అంటే రాష్ట్ర ప్రయోజనాలను కాలరాయడమే. కనీసం తాగునీరు కూడా లభించని పరిస్థితి ఏర్పడుతుంది. జగన్ రెడ్డి కనీస అవసరాలను కూడా తాకట్టుపెడుతున్నారు. రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి. ఇప్పటికే వర్షాభావంతో కరవు తాండవిస్తోంది. దాదాపు 30 లక్షల ఎకరాల్లో విత్తనం పడలేదు. ఇప్పుడు నీటి హక్కులను కాపాడటంలో కూడా విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలో కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులు కాపాడటం కోసం టీడీపీ పోరాటం చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి రంగ నిపుణులు, మేధావులు, రాజకీయ పార్టీలు, రైతు సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడంతో పాటు ఆయా జిల్లాల్లో రైతులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ బహిరంగ సభల ఏర్పాటు, కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుంది. దీనిపై భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు.



ఈ సమావేశంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, కూన రవికుమార్, బోడె ప్రసాద్, యరపతినేని శ్రీనివాసరావు, బీసీ జనార్థన్ రెడ్డి, జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, మన్నవ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, అక్తర్ చాంద్ బాష, గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

---

## సీఐడీకి ఆదేశాలిస్తున్న

# ఆ అదృశ్య శక్తి ఎవరు

**- బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్**



అమరావతి: తనకు తెలియకుండానే ప్రతిపక్షనేత చంద్రబాబు అరెస్టు జరిగిందని సీఎం జగన్ చెబుతున్నారంటే రాష్ట్రంలో పాలన ఎలాంటి దయనీయ పరిస్థితుల్లో ఉందో తెలుస్తోందని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ విమర్శించారు. ఈమేరకు ఆయన ట్విటర్(ఎక్స్)లో పోస్టు చేశారు. అరెస్టు విషయం తెలియనప్పుడు... నెపం భాజపాపైకి నెట్టే టక్కుటమార మాటలెందుకు? మీకు తెలియకపోతే... సీఐడీకి ఆదేశాలిస్తున్న ఆ అదృశ్య శక్తి ఎవరు? కేసు వాదనల కోసం రూ.వందల కోట్ల ప్రజాధనం ధారపోస్తున్న ఆ ఉదార కుబేరుడు ఎవరు? వెకిలి మాటలకు, వికృత చేష్టలకు స్క్రిప్ట్ అందిస్తున్న ఆ అజ్ఞాత రచయిత ఎవరు? కరవు, కరెంటు కోతల మీద సమీక్షలు చేయడం తెలియదు.

సాగునీటి, విద్యుత్ నిర్వహణ ఎలాగూ రాదు. సమయానికి ఉద్యోగులకు జీతాలివ్వడం అసలే గుర్తుండదు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బాలింతలకు పోషకాహారం, పేదలకు ఇళ్లు, రహదారులు, ఎస్సీలకు సబ్‌ప్లాన్ నిధులు, యువతకు ఉద్యోగాలు... లాంటివి ఏవీ ఇవ్వడం తెలియనప్పుడు మీరు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి ఎందుకు జగన్?" అంటూ సత్యకుమార్ ట్విటర్ వేదికగా ధ్వజమెత్తారు.

# ఏపీలో అభివృద్ధి నిల్.. అరాచకం ఫుల్







**కక్ష సాధింపులే లక్ష్యంగా జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలన అని టీడీపీ నేతల మండిపాటు**

**చంద్రబాబు అక్రమ అరెస్టుపై 28వ రోజూ కొనసాగిన నిరసనలు**

**- ఆలయాల్లో టీడీపీ నేతల సర్వమత ప్రార్థనలు**

అమరావతి చైతన్యరథం: రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజల జీవితాల్లో అభ్యున్నతి లేని ఏకైక రాష్ట్రంలా ఆంధ్రప్రదేశ్‌ను జగన్ రెడ్డి తయారు చేశారని టీడీపీ నేతలు మండిపడ్డారు. నాలుగేళ్లుగా కక్ష సాధింపులు, దాడులు, దౌర్జన్యాలతోనే జగన్ రెడ్డి పాలన సాగింది. పరిశ్రమలు తరిమేసి, పెట్టుబడులు దూరం చేసి రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కింది. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో రూపాయి అవినీతి నిరూపించలేక అపసోపాలు పడుతున్న జగన్ రెడ్డి.. చంద్రబాబును అరెస్టు చేయడం ముమ్మాటికీ కక్ష సాధింపే. తండ్రి అధికారాన్ని వాడుకుని లక్షల కోట్లు దోచుకుతిన్న జగన్ రెడ్డి, అందరూ తనలాగానే వ్యవహరిస్తారు అనేలా అనుకోవడం సిగ్గుచేటు అని తెలుగుదేశం పార్టీ నేతలు దుయ్యబట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ 28వ రోజు రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో బయటకు రావాలని కోరుకుంటూ పూజలు నిర్వహించారు.

ఏలూరు జిల్లా జి.కొత్తపల్లిలో గోపాలపురం ఇంఛార్జి మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో శాంతియుత ఆందోళన చేపట్టారు. రేపల్లె నియోజకవర్గంలో శాసనసభ్యుడు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగు యువత అధ్వర్యంలో మోర్తోట ముక్తేశ్వర ఆలయం వద్ద కృష్ణా




నదిలో జలదీక్ష చేపట్టారు. దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పనవీడులో చింతమనేని ప్రభాకర్ అధ్వర్యంలో అభయ అంజనేయ స్వామి దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాబుతో నేను కరపత్రాలను అందజేశారు. శృంగవరపుకోట నియోజకవర్గం లక్కవరపుకోట మండలం, ఖాసాపేటలో కోళ్ల లలిత కుమారి అధ్వర్యంలో బంగారమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలో మాజీ ఎమ్మెల్యే పప్పల చలపతిరావు, యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జి



ప్రగడ నాగేశ్వరరావు అధ్వర్యంలో రిలే దీక్ష చేపట్టారు. కర్నూలు పట్టణం నందికొట్కూరు రోడ్డులోని వరసిద్ధి వినాయకుని ఆలయంలో గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు, అర్చన చేయించారు. రాజానగరంలో సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉంగుటూరు నియోజకవర్గ కేంద్రంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రెడ్డి సూర్యచంద్రరావు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం దీక్షా శిబిరం నుండి చల్లాలమ్మ గుడి వరకు పొర్లు దండాలు చేశారు. అనకాపల్లిలో పీలా గోవింద సత్యన్నారాయణ అధ్వర్యంలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబికా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నమయ్య జిల్లా, రాయచోటిలో ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో స్థానిక చర్చి, దర్గా, సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు, దువా, పూజలు చేపట్టారు. పీలేరు టౌన్ తిరుపతి రోడ్డు చౌడేశ్వరి దేవి ఆలయంలో మండలం తెలుగుదేశంపార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ముత్యాలంపాడు శివాలయంలో పోలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక పూజలు చేపట్టారు. న్యాయం జరగాలని ఆకాంక్షిస్తూ 116 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యుడు జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు వినాయక స్వామి ఆలయంలో రాష్ట్ర టీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి



ప్రత్యేక పూజలు చేయించి, వినూత్న రీతిలో ఆలయం చుట్టు మోకాళ్లపై నడిచి, గుంజీలు తీస్తూ నిరసన తెలిపారు. నరసన్నపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దంపతులు మబగాం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి, తూర్పుఅమ్మ తల్లి దేవతలకు సన్నాయి మేళాలతో పెద్ద ఎత్తున ఊరేగింపుగా వెళ్లి మురాటలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెనాలి పట్టణంలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



అధ్వర్యంలో చిట్టి అంజనేయ స్వామి దేవాలయంలో ప్రే ఫర్ బాబు అనే కార్యక్రమంలో భాగంగా పూజలు నిర్వహించారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ఆలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ప్రత్యేక పూజలు జరిపించారు. మదనపల్లి నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యుడు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ అధ్వర్యంలో



శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టారు. గుంతకల్లు పట్టణంలో మాజీ శాసనసభ్యుడు ఆర్.జితేంద్ర గౌడ్ అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నెల్లూరులో మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



అధ్వర్యంలో తెలుగుమహిళలు నగరంలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారికి కైంకర్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం దేవస్థానం ఎదుట టెంకాయలు కొట్టారు. మార్కాపురం మాజీ శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి అధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టారు. రాజమండ్రి టి.నగర్ శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో (జోడు గుళ్లో) రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతపురం అర్బన్ టీడీపీ సీనియర్ నాయకుడు కేఎం జకీఉల్లా అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. అనంతరం తలకిందులుగా నిలబడి నిరసన తెలుపుతూ రివర్స్ పాలనలో రాష్ట్రం రివర్స్ గేర్ లో నడుస్తోందంటూ నినదించారు. అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కైకవోలు జీసస్ హోమ్ చర్చిలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. చీరాలలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎం.ఎం. కొండయ్య అధ్వర్యంలో మార్టిన్ లూథరన్ చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో మాజీ శాసనమండలి సభ్యుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు, చోడవరం



నియోజకవర్గం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు అధ్వర్యంలో మసీదులో నమాజ్ చేశారు. మచిలీపట్నం నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి పీవీ ఫణి కుమార్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి, పిప్పళ్ళ వెంకట కాంతారావు అధ్వర్యంలో నేతలు తల కిందులుగా నిలబడి నిరసన తెలిపారు. కొత్తపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్వర్యంలో రావులపాలెం పార్టీ ఆఫీస్ నుంచి మారుతీ నగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామివారి ఆలయం వరకు పాదయాత్రగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అధ్వర్యంలో వడుసలమ్మ దేవికి 101 కుండలతో



పాదయాత్రగా వెళ్లి అభిషేకం చేసి 101 టెంకాయలు కొట్టి మొక్కుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అధ్వర్యంలో కృష్ణునిపాలెం పరిశుద్ధ దేవాలయంలో పాస్టర్స్ జహాని హలోనెన్, ప్రశాంత్ కుమార్ అధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. మంగళగిరి పట్టణంలో అధ్యక్షుడు దామర్లరాజు అధ్వర్యంలో లక్ష్మినరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ కార్యదర్శి నల్లగొండ పరమేశ్వరరావు గుడి చుట్టూ మోకాళ్ళపై ప్రదక్షిణలు చేశారు.

ఈ సర్వమత పార్ధనలలో పోలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి, బొండా ఉమామహేశ్వరరావు, గోరంట్ల బుచ్చియ్య చౌదరి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, బుద్దా నాగజగదీశ్వరరావు, పల్లా శ్రీనివాసరావు, గన్నీ వీరాంజనేయులు, జె.ఎస్ జవహర్, తెనాలి శ్రావణ్ కుమార్, జీవీ ఆంజనేయులు, గొల్లా నరసింహాయాదవ్, మాజీ మంత్రులు కిడారి శ్రావణ్, కిమిడి కళా వెంకట్రావు, కొండ్రు మురళీమోహన్, గంటా శ్రీనివాసరావు, గొల్లపల్లి సూర్యరావు, దేవినేని ఉమా, కన్నా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు), వేగుళ్ళ జోగేశ్వరరావు, నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహన రావు, గొట్టిపాటి రవి, డోలా బాలవీరాంజనేయస్వామి, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, మండల నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేకనే అక్రమ కేసులు

## టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ - జనసేన నేతల ఆత్మీయ సమావేశం

గల్ఫ్ (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును రాజ్యాంగ విరుద్ధంగా అరెస్టు చేసి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో నేరుగా చంద్రబాబును ఎదుర్కొనేందుకు ధైర్యం లేక జగన్ రెడ్డి వ్యవస్థలను అడ్డుపెట్టుకుని తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా రిమాండ్ కు తరలించారని అన్నారు. ఈ మేరకు గల్ఫ్ ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు, గల్ఫ్ ఎన్ఆర్ఐ జనసేన నేతలతో కలిసి ఉమ్మడిగా రావి రాధకృష్ణ జూమ్ మీటింగ్ ద్వారా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించారు. సీఎం జగన్ అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, పోలీసులు, సీఐడీ అధికారులు వైసీపీకి తొత్తులుగా




మారారని ధ్వజమెత్తారు. టీడీపీ కార్యకర్తల సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 2024లో టీడీపీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, టీడీపీతో జనసేన నేతలు జత కలవడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని ఎన్ఆర్ఐలు అందిపుచ్చుకుని మాతృభూమి రణం తీర్చుకోవాలని రాధాకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గల్ఫ్ దేశాల ఎన్నారై తెలుగుదేశం ఎంపవర్మెంట్ కో-ఆర్డినేటర్స్ సుధాకర్ కుదరవల్లి, తులసి కుమార్, కౌన్సిల్ మెంబర్స్ వెంకట్ కోడూరి, హరిబాబు తక్కిలపాటి , హరిబాబు నల్లి, ఖాదర్ బాషా, సత్య మలిరెడ్డి అధ్యక్షులు ఖాలిద్ సైఫుల్లా , విశ్వేశ్వర రావు, నాగేంద్ర బాబు, ఈశ్వర్ నాయుడు, రఘునాథ్ బాబు , మొహమ్మద్ ఇమాం, రమణ, జనసేన గల్ఫ్ జాతీయ కన్వీనర్స్ త్రిమూర్తులు కేసరి, రాందాస్, శ్రీకాంత్, రామచంద్ర నాయక్, చంద్ర శేఖర్ , వివిధ దేశాల ప్రాంతీయ కన్వీనర్స్ భాస్కర్ రావు, నగేష్, మూర్తి, అంజన కుమార్, సూర్యనారాయణ రాజేష్ లింగయ్య, రాయుడు, భరత్, నాని అద్దాల, వీరమహిళలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదు

**- టీడీపీ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): జగన్‌రెడ్డి పెడుతున్న అక్రమ కేసులకు తాము భయపడేది లేదని టీడీపీ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. మంగళవారం నందిగామ పట్టణం కాకానినగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో అమె మాట్లాడుతూ... ఎటువంటి ఆధారం లేకుండానే అక్రమ కేసులు పెట్టి చంద్రబాబును అక్రమంగా రిమాండ్‌లో ఉంచారని అన్నారు. ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత మరో కేసులు పెడుతున్నారని అన్నారు. టీడీపీ హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ సీఎం జగన్ సహా వైసీపీ నేతలంతా నోరు నెత్తూ బాదుకున్నారని, కానీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా 60 రూపాయిల అవినీతిని కూడా నిరూపించలేకపోయారని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్ మెంట్ ఏర్పాటు చేశారు. కానీ జగన్ రాజకీయకక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా లేకుండా చేశారు. ఈ కేసు రిమాండ్ రిపోర్ట్ పేజీ నెం-16లో ఒక పేరాలో రూ.145.37 కోట్లని,మరో పేరాలో రూ.279 కోట్లు అని,పేజీ నెం-21 లో అసలు ఎటుపోయిందో,ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తెలియదని సీఐడీ చెప్పింది. ఈ సొమ్మంతా... డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేలకుండానే చంద్రబాబుకు తప్పు చేశారని ఎలా అంటారు? అని నిలదీశారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒక్కటి నిరూపించలేదని, ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని సౌమ్య వ్యాఖ్యానించారు.

# ప్రజాక్షేత్రంలో జగన్ రెడ్డి సంగతి తేలుస్తాం

**- కోవెలమూడి రవీంద్ర**

**- చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు**



గుంటూరు (చైతన్యరథం): సైకో మనస్తత్వంతో ప్రజలను, ప్రజాప్రతినిధులను పట్టిపీడిస్తున్న జగన్‌రెడ్డి సంగతిని నేటి నుంచి ప్రజా క్షేత్రంలో తేలుస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర హెచ్చరించారు. మంగళవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మొన్న జగన్‌రెడ్డి బహిరంగ సభలోచంద్రబాబు అరెస్ట్ గురించి తనకు తెలియదని, అరెస్టు సమయంలో తను లండన్‌లో ఉన్నానని చెప్పి రాజకీయ లబ్ధి కోసం ఆత్మ రక్షణలో పడ్డారని అన్నారు. ఇప్పుడిప్పుడే వైసీపీ నేతలు కూడా చంద్రబాబు అరెస్ట్ అక్రమమని గళమెత్తుతున్నారని, రాబోయే రోజుల్లో వైసీపీ అనే నావ మునిగిపోవడం ఖాయమన్నారు. ప్రజల గురించి నిత్యం ఆలోచించే విజనరీ లీడర్ చంద్రబాబు అని... విద్యార్థులకు విద్యలో నైపుణ్యం పెంచాలన్న ఉద్దేశంతో నాడు సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక శిక్షణ కల్పించడం జరిగిందన్నారు. నాడు టీడీపీ కల్పించిన శిక్షణ ద్వారా దాదాపు 85 వేల మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిల్లో ఉన్నారని అన్నారు. వైసీపీ నాలుగున్నరేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని, కుట్రపూరితంగా ఉన్న పరిశ్రమలను ఇతర రాష్ట్రాలకు తరమేశారని అన్నారు. బాబు అరెస్టుతో వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, టీడీపీ గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

### అక్రమ కేసుల నుంచి క్షేమంగా బయటకు రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు

వైసీపీ ప్రభుత్వం టీడీపీ అధినేతపై పెట్టిన అక్రమ కేసుల నుంచి విముక్తి కలగాలని కోరుతూ గుంటూరులో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, డేగల ప్రభాకర్, మన్నవ సుబ్బారావు, ఏ.యస్ రామకృష్ణ, గంటా పెద్దబ్బాయి, లాం వర్థన్ రావు, గంటా మౌళిక, చింతకాయల రామారావు, కన్నసాని బాజీ, టైలర్ బుజ్జి, గంధం చలపతి, గాధి రెడ్డి మురళి, దాసరి జ్యోతి, పాదాల మధు, మురళి,వివిధ హెూదాల్లో ఉన్న మహిళా నాయకురాళ్ళు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోకేష్ మీద కక్ష సాధించడానికే సిఐడి విచారణ

**లేని ఇన్నర్ రింగ్ రోడ్డులో స్కామ్ అనడం దారుణం: నెట్టెం రఘురామ్**



విజయవాడ (చైతన్యరథం): లేని, వేయని ఇన్నర్ రింగ్ రోడ్డులో అవకతవకలు జరిగాయంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై వైసీపీ నేతలు కక్ష సాధింపుకు పాల్పడుతున్నారని, భవిష్యత్ తరాలకు ఇబ్బంది లేకుండా హైదరాబాద్‌ను తలదన్నేలా నాటి టీడీపీ ప్రభుత్వం ఇన్నర్ రింగ్ రోడ్ ప్రతిపాదించడం మాత్రమే జరిగిందని మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు. టీడీపీ హయాంలో ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం ఎక్కడా సెంటు భూమి కూడా సేకరించలేదని, ఇన్నర్ రింగ్ రోడ్ డిజైన్ లోకేశ్ బాబు తానే స్వయంగా పెన్నుతో గీసినట్లుంది సీఐడీ ఆరోపణలు చేయడం దారుణమన్నారు. అలైన్ మెంటు మార్పు వెనుక లోకేష్ పాత్ర ఉందనడం రాజకీయ ప్రేరేపితం మాత్రమేనని, అలైన్ మెంటు మార్పు అనే ది నిపుణులు, ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయాలు మాత్రమేనని... వాటికి లోకేష్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. హెరిటేజ్‌కు లబ్ధి చేకూర్చేలా అలైన్ మెంటు మార్చారనేది రాజకీయ దుష్ప్రచారం మాత్రమేనని అందులో ఎటువంటి వాస్తవం లేదన్నారు. హెరిటేజ్ సంస్థ సుమారు 11 రాష్ట్రాల్లో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తుందని, వ్యాపార విస్తరణలో భాగంగా 2014 మార్చిలో ఆంధ్రప్రదేశ్ విభజన కంటే ముందే హెరిటేజ్ తీసుకున్న నిర్ణయం ప్రకారం భూమి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. మార్చి 2014లో తీర్మానానికి అనుగుణంగా 2014 జులైలో మరో తీర్మానం చేశారని తెలిపారు. యువగళానికి వచ్చిన అనూహ్య ప్రజా మద్దతు చూసి తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదిలిపోతున్నాయని, కాబట్టే లోకేష్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా లోకేష్‌ను ఏం చేయలేరని, భవిష్యత్తులో తెలుగుదేశం రథసారథిగా టీడీపీని ముందుకు నడిపిస్తారని అన్నారు.

# డ్రైవర్లుకు న్యాయం చేయాలి

**- ఏఐటీయూసీ, టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో సీఎం కార్యాలయం ముట్టడి**



విజయవాడ (చైతన్యరథం): జగన్ రెడ్డి డ్రైవర్లు అందరికీ వాహన మిత్ర పథకం అమలు చేస్తాను అని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పుడు కేవలం 20శాతం మందికి మాత్రం పదివేలు ఇస్తూ 100శాతం డ్రైవర్ల దగ్గర సంవత్సరానికి లక్ష రూపాయలు పన్నులు, అపరాధ రుసుంల రూపంలో లాక్కుంటున్నారని టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘు రామరాజు వ్యాఖ్యానించారు. డ్రైవర్లు అందరికీ వాహన మిత్ర ఇచ్చే వరకూ 21,31 జీవోలను రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని, కార్మిక లోకం మొత్తం ఏకమై వైసీపీని బంగాళాఖాతంలో కలిపే వరకు పోరాటం చేస్తామని అన్నారు. మంగళవారం డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరుతూ విజయవాడ దాసరి భవన్ నుంచి కార్మిక సంఘాలు చేపట్టిన ఛలో సీఎం ముట్టడి కార్యక్రమానికి టీఎన్టీయూసీ సభ్యులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. కార్మిక సంఘాలు చేపట్టిన ఈ నిరసన ర్యాలీని పోలీసులు అడ్డుకుని స్థానిక స్టేషన్ కు తరలించారు. అనంతరం సీపీఐ నాయకులు శంకర్ మాట్లాడుతూ... జగన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా వున్నప్పుడు ఏలూరు సభలో డ్రైవర్లుకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. ఇటీవల వెలంపల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో వాహన మిత్ర పథకాన్ని విడుదల చేస్తూ నిర్వహించిన సభలో డ్రైవర్లు ఎవరు లేరని, అంతా వెలంపల్లి అనుచరులే ఉన్నారని అన్నారు. సీఎం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు జీవో నెం 21,31లను రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, టీఎన్టీయూసీ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షులు గొర్ల గోవింద్, గరిమెళ్ల చిన్నా, శేషుబాబు, చరణ్ సాయి యాదవ్, కేశవ, సూర్య, జోసఫ్, ఏఐటీయూసీ నాయకులు భాస్కరరావు, రమణ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# నాపైనే ఎందుకీ కక్ష: కాలవ ఆగ్రహం



రాయదుర్గం చైతన్యరథం: శాంతియుతంగా రాజకీయ కార్యకలాపాలు సాగిస్తున్న తనపై పోలీసులు వరుస కేసులతో ఎందుకు వేధిస్తున్నారని మాజీమంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు కేసులపై రాయదుర్గం స్టేషనులోనే తేల్చుకుంటానని బయలుదేరిన ఆయనను మంగళవారం ఉదయం అనంతపురంలోనే గృహ నిర్బంధం చేశారు. పోలీసులను ఛేధించుకుని రోడ్డుపైకి వచ్చిన కాలవ ఇంటి ముందు నిరసనకు దిగారు. అక్కడే విలేకరులతో మాట్లాడారు. తమ నాయ కుడు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా గాంధేయ పద్ధతుల్లో నిరసన తెలియజేస్తుంటే రోజూ కేసులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు కేసులు నమోదుచేసిన రాయదుర్గం పోలీ సులు అన్నింటిలో తనను మొదటి ముద్దాయిగా చేర్చారన్నారు. పోలీసు యాక్టు 30 అమల్లో ఉందని చెబుతున్న పోలీసులు మూడురోజుల క్రితం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకల పేరుతో రెండుగంటలకు పైగా ట్రాఫిక్ జామ్ చేసి డీజేలతో నానా రభస చేస్తే వారిపై కేసెందుకు పెట్ట లేదని నిలదీశారు. పోలీసు ఆంక్షలు అధికార పార్టీ వారికి వర్తించవా అని ప్రశ్నిం చారు. సంబంధిత వీడియోను విలేకర్ల ఎదుట కాలవ ప్రదర్శించారు. వైసీపీ నాయకుల కొక చట్టం తమకొక చట్టం ఉంటుందా అని కాలవ అన్నారు.

రాయదుర్గంలో తనకు, టీడీపీ కార్యక్రమాలకు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేని వైసీపీ నాయకులు పోలీసులపై ఒత్తిడి తెచ్చి చీటికీ మాటికి తనపైనా, టీడీపీ కార్యకర్తలపైనా తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని అభిప్రాయపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ద్వారా పోలీసులకు తగిన ఆదేశాలు ఇప్పిస్తున్నారని ఆరోపించారు. అందువల్లే తనపై అకారణంగా వరుస కేసులు నమోదు చేస్తున్నారన్నారు. తనపైనే కక్ష పూరితంగా కేసులు నమోదుచేస్తున్న విషయాన్ని కళ్యాణదుర్గం డీఎస్పీ దృష్టికి తీసుకెళదామనుకుంటే గత కొన్ని రోజులుగా తన ఫోనుకు ఆయన స్పందించడం లేదన్నారు. జిల్లా ఎస్పీ కొత్తగా వచ్చారని, రాయదుర్గంలో జరుగుతున్న విషయాలపై ఆయనకింకా స్పష్టత వచ్చి ఉండదన్నారు. అందువల్ల గత్యంతరం లేకనే పోలీసు స్టేషనుకు వెళ్లాలనుకుంటున్నట్లు కాలవ పేర్కొన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు రాయదుర్గంలో పోలీసుల ఏకపక్ష ధోరణిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# టీడీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరు: బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి చైతన్యరథం: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం తథ్యమని దీన్ని ఎవరూ ఆపలేరని శ్రీకాళహస్తి నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్నారని, ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వైసీపీ నాయకులు కక్ష గట్టి ఆయనను అరెస్టు చేయించారని, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసి వైసీపీ నాయకులు సైకో ఆనందం పొందుతున్నరని, రాబోయే ఎన్నికల్లో పార్టీకి మెజార్టీ సీట్లు వస్తాయని సుధీర్ రెడ్డి వివరించారు. దీక్షలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని కోరుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం వద్ద 101 కొబ్బరి కాయలను కొట్టారు. ఆ తర్వాత పట్టణంలో ఉన్న మసీదు, చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు దసరాదాచారి, గురవారెడ్డి, రవి, ప్రకాష్ నాయుడు, కాసరం రమేష్, ఢిల్లీ బాబు, తిరుపాల్ , రాజా, అశ్వర్థామ తదితరులు కూడా పాల్గొన్నారు.



# కార్యకర్తల కుటుంబాలకు అండగా టీడీపీ

**ఇటీవల మరణించిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ధూళిపాళ్ళ నరేంద్ర**

పొన్నూరు (చైతన్యరథం): పొన్నూరు మండలంలోని దండముడి, అరమండ గ్రామలలో ఇటీవల కాలంలో మరణించిన టీడీపీ సీనియర్ కార్యకర్తల కుటుంబాలను టీడీపీ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మంగళవారం పరామర్శించారు. పొన్నూరు మండలంలోని దండముడి, అరమండ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు కైతేపల్లి కోటేశ్వరరావు, శేషాద్రి నారాయణమ్మ, గుర్రాల శ్రీమన్నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన ధూళిపాళ్ళ నరేంద్ర... పార్టీ కోసం అంకితమై పనిచేసిన కార్యకర్తలను ఎప్పుడూ మర్చిపోలేమని, వారి కుటుంబాలకు తాను అండగా ఉంటానని నరేంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, పొన్నూరు నియోజికవర్గ యస్. సి సెల్ ఎద్దు సోంబాబు తదితరులు పాల్గొన్నారు.



# మీ పెత్తందారీ పోకడలను ఇక భరించలేం జగన్ రెడ్డీ

**మోసాలు.. వెన్నుపోట్లు.. వంచనలు.. అబద్ధాలకు జగన్‌రెడ్డి నిలువెత్తు రూపం**

**ల్యాండ్-శాండ్-వైన్-మైన్ మాఫియాలతో చేలరేగిపోతూ.. వైఏపీ నీడ్స్ జగన్ అంటూ మరో ప్రచార కార్యక్రమమా?: మన్నవ మోహనకృష్ణ**

గుంటూరు (చైతన్యరథం): మోసాలు, వెన్నుపోట్లు, వంచనలు, అబద్ధాలకు జగన్‌రెడ్డి నిలువెత్తు రూపమని.... ల్యాండ్- శాండ్- వైన్- మైన్ మాఫియాలతో రాష్ట్రాన్ని అందినకాడికి దోచుకుంటూ చేలరేగిపోతున్న జగన్ అండ్ కో ను ఇక ఏమాత్రం భరించలేని స్థితిలో ప్రజలు ఉంటే.. 'వై ఏపీ నీడ్స్ జగన్' అంటూ మరో ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జగన్ లోని పెత్తందారీ పోకడలకు నిదర్శనం కాదా? అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహన కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రజలను వట్టి వెర్రి వెంగళప్పలుగా అంచనా వేస్తున్నారని, ఒక్కఛాన్స్ అంటూ చేతులెత్తి ప్రాధేయపడి అధికారంలోకి వచ్చిన జగన్‌కు ప్రజలు ఇచ్చిన ఛాన్స్ అయిపోయిందని అన్నారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి సభలోనూ పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధమని చెబుతున్నారని... జగన్‌రెడ్డిని మించిన పెత్తందారు.. పేదల ద్రోహి ఎవరూ లేరని ఇప్పటికే పేదలు గుర్తించారని అన్నారు. జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో సాగిస్తున్న అరాచకం, అకృత్యాలు చూసిన ప్రజలు నిన్ను భరించలేం జగనాసురా అంటూ నిట్టూరుస్తుంటే... మళ్లీ జగనే రావాలనుకుంటున్నారని చెప్పుకోవడం అర్థరహితమన్నారు. జగన్మోహన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, ముందు రాష్ట్రంలో ప్రజలు అనుభవిస్తున్న సమస్యల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కటంటే ఒక్కటి కూడా పక్కాగా అమలు చేయకుండా దగా చేసి మళ్లీ రావాలనుకోవడానికి సిగ్గుపడాలన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం గానీ, రాష్ట్రంలోని ప్రజానీకం భవిష్యత్తు కోసం గానీ ఏం చేశావని మళ్లీ జగన్‌ను ప్రజలు కోరుకుంటారు? అని ప్రశ్నించారు. బాత్రూంలో బాబాయిని లేపేసి ఆ నెపం చంద్రబాబుపైకి నెట్టి రాజకీయం చేసినందుకా? లేక నేరంలో అనుమానితుడిగా ఉన్న వ్యక్తిని అరెస్టు చేయడానికి వెళ్లిన సీబీఐ అధికారుల్ని కిరాయి మూకతో అడ్డుకుని వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నందుకా? తల్లిని చెల్లిని మెడపట్టి రాష్ట్రం నుండి గెంటేసినందుకా నిన్ను రాష్ట్రంలోని ప్రజలంతా మళ్లీ కావాలని కోరుకునేది.? ఎందుకు కోరుకుంటారో జగన్‌రెడ్డి ఒక్కటంటే ఒక్క కారణమైనా చెప్పగలడా? నాలుగేళ్లలో రాష్ట్రాన్ని అత్యాచారాంధ్రప్రదేశ్‌గా మార్చినందుకు ఏపీకి జగన్ రెడ్డే కావాలా? అని మన్నవ మోహనకృష్ణ నిలదీశారు. వై ఏపీ నీడ్స్ జగన్ అంటూ ఇళ్ల ముందుకు వస్తే వైసీపీ నేతలను పెరిగెత్తించి మరి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పేదలపై జగన్‌రెడ్డిది కొంగజపమని, పేదలపై చూపేది కపట ప్రేమ మాత్రమేనని అన్నారు. జగన్‌రెడ్డిని మించిన పెత్తందారు మరెవరూ లేరని, పేదల ద్రోహి జగన్‌రెడ్డి అని అన్నారు.



# తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు ఖాయం

**- కేసీఆర్ పదేళ్లుగా తన కుటుంబం గురించే ఆలోచిస్తున్నారు**

**- ఆదిలాబాద్ సభలో అమిత్ షా**

ఆదిలాబాద్ చైతన్యరథం: బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అదిలాబాద్‌లో ఎన్నికల శంఖారావం పూరించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ హైకమాండ్ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ గత వారంలో రెండు పర్యాయాలు రాష్ట్రానికి వచ్చి సభల్లో పాల్గొన్నారు. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా అదిలాబాద్‌లో మంగళవారం నిర్వహించిన బీజేపీ జనగర్జన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పై ధ్వజమెత్తారు. కేసీఆర్ గత పదేళ్లుగా తన కుటుంబం గురించే ఆలోచిస్తూ, రాష్ట్రంలోని దళితులు, గిరిజనులను పట్టించుకోలేదని ఆరోపించారు. తెలంగాణ పేదల సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్... గిరిజనుల కోసం అనేక హామీలు ఇచ్చారా? వాటిలో ఒక్కటైనా అమలు చేశారా? ఆదివాసీలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామన్న హామీ ఏమైంది. దళితబంధును కొందరికి మాత్రమే ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న హామీ ఏమైంది చంద్రశేఖర్ రావు జీ అంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు. కేసీఆర్ కేవలం తన కుటుంబం కోసమే పనిచేశారు.

పదేళ్ల నుంచి కేటీఆర్ ను సీఎంను ఎలా చేయాలని మాత్రమే కేసీఆర్ ఆలోచిస్తున్నారు. తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా చేశానని కేసీఆర్ చెబుతుంటారని, కానీ రైతుల ఆత్మహత్యలు, అవినీతి విషయంలోనే తెలంగాణను నెంబర్ వన్ చేశారని అమిత్ షా ఎద్దేవా చేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు వచ్చే సమయం ఆసన్నమైందని, డిసెంబరు 3న హైదరాబాదులో బీజేపీ జెండా రెపరెపలాడాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మోదీ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడదం ఖాయమని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. దళితులు, గిరిజనుల కోసం ప్రధాని మోదీ తొమ్మిదేళ్లుగా అనేక కార్యక్రమాలు చేపట్టారని, ఒడిశాకు చెందిన నిరుపేద గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని అన్నారు. ఇటీవలే మోదీ తెలంగాణలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించారు. ములుగులో గిరిజన యూనివర్సిటీకి మోదీ శంకుస్థాపన చేశారు. తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటాను ఇప్పించేందుకు మోదీ కసరత్తు చేస్తున్నారు. బీఆర్ఎస్ కారు స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉంది. తెలంగాణలో బీజేపీని గెలిపిస్తే నిజాం విమోచన దినోత్సవం జరిపిస్తాం బీజేపీ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ విమోచన దినోత్సవం ప్రతి జిల్లాలో నిర్వహిస్తాం. ఈ సందర్భంగా అమిత్ షా కాంగ్రెస్ పార్టీని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. ఎన్నికలు వస్తే చాలు కాంగ్రెస్ వాళ్లు కొత్త బట్టలు వేసుకుని తయారవుతారని వ్యంగ్యం ప్రదర్శించారు. పేదల గురించి మాట్లాడే కాంగ్రెస్ గతంలో వారి కోసం ఏమైనా చేసిందా? అని ప్రశ్నించారు. అయోధ్యలో రామాలయం కట్టాలా.. వద్దా. ఏళ్లుగా రామమందిరం వ్యవహారాన్ని కాంగ్రెస్ నాన్చి పెట్టింది. కాంగ్రెస్, కేసీఆర్ దేశాన్ని రక్షించలేరు. నేటితరం రజాకార్ల నుంచి తెలంగాణను రక్షించేది బీజేపీ మాత్రమే అని అమిత్ షా స్పష్టం చేశారు.

చైతన్యరథం

# దోచుకొన్న ప్రజాధనం పేదలకు పంచగలరా?

రాష్ట్రంలో జరుగుతున్నది కులాల మధ్య యుద్ధం కాదు. పేదలు- పెత్తం దారులు మధ్య యుద్ధం జరుగుతుంది అంటూ సియం జగన్ రెడ్డి ప్రతి సభలో పదే, పదే పేదలను రెచ్చ గొడుతున్నారు. ప్రభుత్వ అసమర్ధతను, అవినీతిని, అరాచకాన్ని, ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రశ్నించే వారిని పేదల శత్రువులుగా, పెత్తందారులుగా వర్ణించి పేదల మెదళ్లలో విషబీజాలు నాటి రాజకీయ లబ్ది పొంది మరొక సారి అధికారం జుర్రుకోవాలని అర్రులు చాస్తున్నారు జగన్ రెడ్డి. ఆయనొక అభినవ అంబేద్కర్‌గా, జ్యోతీరావు పూలేగా ప్రజలను భ్రమింప చేస్తున్నారు. 2019లో అధికారంలోకి వచ్చింది మొదలు కీలక వ్యవస్థలన్నిటిపై ఏ కీలుకు ఆ కీలు విరిచేసి, రాష్ట్ర ప్రయోజనాలు కాలరాసి, రాష్ట్రాన్ని మాఫియాల మాయం చేసి లక్షల కోట్ల ప్రజాధనం దిగమింగిన జగన్ పేదలు-పెత్తం దారులు అంటూ రంకెలు వేస్తున్నారు. జగన్ ఒక జగత్ కిలాడి లక్షల కోట్ల ప్రజాధనం దోచి కూడా పేదలు-పెత్తం దారులు అంటూ ఊరు వాడ ఊరేగుతూ అమాయక పేదల చెవిలో పూలు పెడుతున్నారు. పేదలు, పెత్తం దారులు మధ్య యుద్ధం అంటూ పేదల్ని రెచ్చగొట్టాలని చూస్తున్నారు. రాజకీయ డ్రామాలు రక్తి కట్టించడంలో జగన్ అభినవ నటుడు, ఆయన జగన్నాటకం ముందు పగటి వేషం అనే కళారూపం వెనకబడి పోయింది. పేదల పట్ల ఎంతగా నటిస్తే అంతగా రాజకీయం పండుతుందని జగన్ ఆశ, ప్రజల్ని ఏదో విధంగా మోసం చెయ్యడమే ఆయన లక్ష్యం. అధికారాన్ని అడ్డం పెట్టుకొని, రాష్ట్రాన్ని మింగిన వ్యక్తి ఈ రోజు పేదల పట్ల నాకే ప్రేమ వుందంటూ పేదల్ని బురిడీ కొట్టించాలని చూస్తున్నారు. ప్రజాదనం దోపిడి తప్ప ప్రజా సేవ అంటే ఏంటో తెలియని జగన్ పేదల కోసమే పుట్టినట్టు జగన్నాటకాలు ఆడుతున్నారు . అక్రమంగా తన తండ్రి తవ్విపోసిన ధనంతోను, ఆకస్మికంగా తండ్రి మరణం ద్వారా వచ్చిన సెంటి మెంట్‌ను ఉపయోగించుకొని ముఖ్యమంత్రి అయ్యాడు. జగన్ లాంటి దొంగలకు, అత్యాశ పరులకు మరోసారి అధికారం ఇస్తే ఏం జరుగుతుందో ప్రజలకు తెలుసుకోవాలి. ప్రజాహితం, ప్రజా ప్రయోజనం అంటే, ఏమిటో జగన్‌కి తెలియదు. నిజంగా పేదలపై అంత ప్రేమ వుంటే, పేదలకు దక్కాల్సిన వేల కోట్లు ప్రజాధనం ఎందుకు దోచుకున్నట్లు? ప్రజలపై ప్రేమ వుంటే దోచిన ప్రజల డబ్బును పేదలకు పంచి పెట్టి పేదల పక్షాన నిలవగలరా? పేదల పట్ల జగన్ కార్చే కడవల కొద్ది కన్నీరంతా తన రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప పేదల ప్రయోజనం కోసం మాత్రం కాదు. పేదల పట్ల ఎక్కడ లేని ప్రేమ చూపిస్తున్నారు జగన్ సంతోషమే, కానీ పేద రైతుల బ్రతుకులు నాశనం చేసిన చరిత్ర మీ నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డిది. పేద రైతుల సమాధులపైనే జగన్ ఆర్థిక సామ్రాజ్యానికి పునాదులు పడింది దేశమంతా తెలుసు. అంతేకాదు ఖమ్మం జిల్లా ముదిగొండలో 60 గజాలు ఇంటి స్థలం అడిగినందుకు 7గురు పేద రైతులను పిట్టలను కాల్చి వేసి నట్లు కాల్చి వేసి పొట్టన పెట్టుకున్న చరిత్ర మీ కుటుంబానిది. మీరు పేదల, పెత్తం దారులు అని మాట్లాడాటం చూసి ప్రజలు ముక్కున వేలువేసు కొంటున్నారు.

పాలనలో విఫలమై జనం దృష్టి మరల్చడానికి పేదలు-పెత్తం దారులు అనే వినాదం అందుకొన్నారు. కొంతకాలం మూడు రాజధానుల నాటకాన్ని నడిపారు. అది సత్ఫలితాలు ఇవ్వలేదు. కొత్తగా పేదలు, పెత్తం దార్లు అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. నిజంగా పేదలపై అంత ప్రేమ ఉంటే తండ్రి అధికారాన్ని, తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని క్విడ్ -ప్రోకోలతో పోగేసుకొన్న సంపదలో ఒక్క శాతమైనా పేదలకు పంచగలరా? వెయ్యి మందికి పైగా మీ సొంత సామాజికవర్గం వారిని సలహాదారులుగా నియమించుకున్నారు. మీరు నియమించిన సలహాదారుల్లో పేదలు ఎందరు వున్నారో చెప్పగలరా? మీరేమో పదుల సంఖ్యలోవందల ఎకరాల్లో రాజప్రాసాదాలు నిర్మించుకున్నారు. కానీ పేదలకు మీరు కట్టే ఇళ్లు కూడా స్మశానాల్లో, కొండల్లో, గుట్టల్లో సెంటు భూమిలో నివాసయోగ్యంకాని ఇళ్లు కట్టి పెదలను అవమానించడం మీ, పెత్తం దారీ పోకడలకు నిదర్శనం కాదా? నిజమైన పెత్తం దారు, నియంత జగన్ రెడ్డిని మించిన వారు ఉన్నారా? పేదలు-పెత్తం దారులు అని పెత్తందారీ బుద్దులతో సుద్దులు చెబుతూ, పడికట్టు పదాలు ఉపయోగించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. అన్నార్తుల ఆకలి తీర్చేందుకు గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి మూడు పూటలా అన్నం పెట్టిన 370 అన్న క్యాంటీన్లు మూసి వేసి పేదల పొట్టగొట్టడం పేదల పక్షమా? పేదలపై ప్రేమ ఒలక బోస్తున్న జగన్ పులివెందుల, కడప జిల్లాలలో తన కుటుంభానికి వున్న నాలుగువేల ఎకరాల భూముల్ని పేదలకు పంపిణీ చెయ్యగలరా? కదిరిలో క్వార్ట్ కోసం ఒక గిరిజన వ్యక్తి టెండర్ వేస్తే సింగిల్ టెండర్ వచ్చినందున రద్దు చెయ్యడం, రద్దు చేసిన టెండర్‌ను మంత్రి పెద్దిరెడ్డికి 25ఏళ్లకు లీజుకు ఇవ్వడం, అయిదు లక్షలు డిపాజిట్ చెల్లిచిన గిరిజనుడికి తిరిగి ఇవ్వక పోవడం పేదల పక్షమా? ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్యకు ఆర్థిక సాయం చెయ్యడానికి విదేశీ విద్య పేరుతో గత ప్రభుత్వం విన్నూత్న పథకాన్ని అమలు చేసింది. దానిని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్న అక్కసుతో విదేశీ విద్యకు తూట్లు పొడిచి పేదలకు విదేశీ విద్యను దూరం చెయ్యడం పేదల పక్షమా? గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను నాలుగున్నరేళ్లుగా పేదలకు ఇవ్వకుండా వారిని ఇబ్బంది పెట్టడం పేదల పక్షమా?

మద్య పానం పేదల జీవితాలను నాశనం చేస్తుందని గుండెలు బాదుకుని అధికారంలోకి వచ్చాక మద్యం ధరలు విపరీతంగా పెంచడం, ప్రభుత్వం అమ్ముతున్న నకిలీ మద్యం తాగి మూత్ర పిండాలు, కాలేయ వ్యాధుల భారిన పడటం, పేదల ఇల్లు, వళ్ళు గుల్ల చెయ్యడం, పేదల బలహీనతను అడ్డం పెట్టుకొని ఆదాయం పోగేసుకోవడం పేదల పక్షమా? 6 లక్షల సామాజిక పింఛన్లు రద్దు చేయడం, ప్రతి నెల పేదలకు ఇస్తున్న రెండు కిలోల కంది పప్పును కిలోకి కుదించడం, రూ. 40కే ఇస్తున్న కంది పప్పు ధరను రూ. 67కి పెంచడం, గత ప్రభుత్వం పండగ సమయాల్లో ఇచ్చిన సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ కానుకలను రద్దు చెయ్యడం పేదల పక్షమా? దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ వైద్య కళా శాలల్లో సగం సీట్లను రూ లక్షలకు అమ్ముకోవడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లను 25శాతానికి పరిమితం చెయ్యడం పేదల పక్షమా? ప్రతిభ వున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రభుత్వమే కార్పొరేట్ పాఠాశాలల్లో చేర్పించే బెస్ట్ ఎవైలబుల్ స్కూల్స్ పథకం కింద 2014 -19 మధ్య 1-40 లక్షల మందికి పైగా లబ్ది పొందారు. జగన్ అధికారంలోకి వచ్చాక కేవలం 9-8తరగతులకే పరిమితం చెయ్యడం పేదల పక్షమా? పేద ప్రజల పక్షాన పోరాటం చేయడాన్ని కూడా అంగీకరించకుండా పేదల హక్కులు కాలరాస్తూ ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపిన కరుడు గట్టిన పెత్తం దారు జగన్ పేదల పక్షమా? పేద ప్రజలకు దక్కాల్సిన గనులు, ఇసుక, మట్టి, భూములు దోపిడీ చెయ్యడం పేదల పక్షమా? ఒక ప్రామాణికం లేకుండా అస్తి పన్ను, ఇంటి పన్ను, చెత్త పన్ను, కుళాయి పన్ను, మరుగుదొడ్డి పన్ను, ఓటీఎస్ పన్ను, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్తు ఛార్జీలు, పెట్రోలు, డీజీలు పై వ్యాట్ ప్రజల పై పన్నుల భారీగా మోపి జలగల్లా పేదల రక్తాన్ని కాసులు పిండు కోవడం పేదల పక్షమా? ఎన్నో ఏళ్లుగా ఎస్సీలకు, ఎస్టీలకు అమలవుతున్న 28 పథకాలను రద్దు చేసి వారిని దగా చేయడం. అదనంగా వారికి ఏమి ఇవ్వకుండా అందరికి ఇస్తున్న నవరత్న పథకాలనే ఎస్సీలకు, ఎస్టీలకు వర్తింప చేస్తూ లక్షకోట్లు ఖర్చు చేస్తున్నట్లు చూపిస్తూ వారిని మోసం చేయ్యడం పేదల పక్షమా? ఎస్సీలు, 18శాతం, ఎస్టీలు 7.5 శాతం వున్నారు. బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక కింద కేటాయించే నిధులు ఆ వర్గాల వారికి అభివృద్ధికి వినియోగించ కుండా దారి మళ్లించడం పేదల పక్షమా?

రాష్ట్రంలో పెత్తందారులకు ప్రతి రూపం అయిన జగన్ రెడ్డి పెత్తం దారులకు, పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధం అని బూర్జువా భావజాల లక్షణాలను పుణికి పుచ్చుకున్న ముఖ్యమంత్రి అనడం వినేవారికి ఎబ్బెట్టుగా ఉంది. అంబేద్కర్ ఆత్మ క్షోభించే విధంగా ఆయన ఆశయాలకు విరుద్ధంగా రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారు. దేశంలో కుల మహమ్మారి శతాబ్దాలుగా సాగించే మానవ హననాన్ని చరిత్రలో అందరం చూశాం. అనుభవించాం. దాని నిర్మూలనకు పోరాటాలు చేశాం. ఇంకా చేస్తున్నాం. కానీ రాష్ట్రంలో బోటుచే సుకున్న మానసిక బానిసత్వం జగన్ రెడ్డి మంత్రి వర్గంలో పెత్తందారీ పోకడ స్పష్టంగా కనిపిస్తున్నది. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ముసుగులో రాచరికం రాజ్య మేలుతోంది. మంత్రుల విధులు, బాధ్యతలను వారు స్వేచ్ఛగా నిర్వహించుకునే అవకాశం లేదు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయ సాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి వారే ప్రభుత్వంలో పెత్తనం చెలాయిస్తున్నారు. మంత్రుల విధుల్లో జోక్యం చేసుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రులను బానిసలుగా, భజంత్రీలుగా మార్చారు. కేబినెట్‌తో సంబంధం లేకుండా తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులతో ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకోవడం నడిపించడం పెత్తందారీ వ్యవస్థలో భాగం కాదా జగన్ రెడ్డి? అసలు నీ కన్నా పెత్తం దారులు ఎవరన్నా వున్నారా? జగన్ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు ఖుర్చీలలో పైన కూర్చొని ఉంటే.. బడుగు, బలహీన వర్గాల మంత్రులు చేతులు కట్టుకుని నిలబడి ఉండటం మీ పెత్తందారీ విధానానికి అద్దం పడుతోంది. జుగుప్సాకరమైన కుల వివక్షతను పెంచి పోషిస్తోంది మీరు కాదా? కావునా ఇంత విధ్వంసం, ఇంత అణచివేత, ఇంత నిర్బందం పెత్తం దారులు, ప్యాక్ష నిష్టలు తప్ప మరొకరు చెయ్యలేరు. కావునా ప్రపంచ పెత్తం దారుల్లో జగన్ రెడ్డిని మించిన పెత్తం దారులు ఎవ్వరు లేరని జగన్ రెడ్డి గుర్తించాలి. నిజంగా జగన్‌కి పేదల పై ప్రేమ ఉంటే జగన్ దోచుకొన్నప్రజల సంపదని పేదలకు పంచి పేదల పక్ష పాతిగా నిలవాలి.

## రాబోయే ఎన్నికల్లో వైకాపా తుడిచిపెట్టుకు పోవడం ఖాయం

**- టీడీపీ ఎస్టీ సెల్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ**




గుంటూరు చైతన్యరథం: జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్లుగా చంద్రబాబును తిట్టడం, పవన్ కల్యాణ్‌పై దుమ్మెత్తి పోయడం తప్ప సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించలేదని, రాజధాని అమరావతికి కులం రంగు పులిమి మూడు రాజధానుల రాక్షస క్రీడతో రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా చేశారని టీడీపీ ఎస్టీ సెల్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ధ్వజమెత్తారు. నవ్యాంధ్రకు జగన్‌రెడ్డి తీరని ద్రోహం చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడి తీరా ఎన్నికలు దగ్గర పడటంతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లడిగే ధైర్యం లేక, వైసీపీ ఎమ్మెల్యేలు పలువురు టీడీపీ వైపు చూస్తున్నారనే భయంతో జగన్‌రెడ్డి సొంత పార్టీని కాపాడుకునే పనిలో పడ్డాడు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకి అవినీతి అంటగట్టి, అక్రమ కేసులు బనాయించి అరెస్టులతో రాజకీయ పబ్బం గడుపుకుంటూ జగన్ రెడ్డి మేకవన్నె పులిలా, తేనె పూసిన కత్తిలా డ్రామాలు ఆడుతున్నాడు. జగన్ రెడ్డి మాటలు అమాయక నేతలు వింటారేమో కానీ తెలుగు ప్రజలు నమ్మరని అన్నారు. నాలుగు సున్నాలు కలిస్తే గుడ్డి సున్నానే అంటూ ప్రతిపక్ష పార్టీల పొత్తును వెక్కిరిస్తున్న జగన్ నవరత్నాలలో నవ్యాంధ్రకు నవరంధ్రాలు చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన కూటమి రాబోయే ఎన్నికల్లో సాధించబోయే విజయంతో వైకాపా తుడిచిపెట్టుకు పోతుందని మేడా రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.

## తప్పుడు కేసులు... అక్రమ అరెస్టులకు అదిరేది లేదు... బెదిరేది లేదు



పల్నాడు (చైతన్యరథం): తప్పుడు కేసులు... అక్రమ అరెస్టులకు అదిరేది లేదు.. బెదిరేది లేదు అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. పరి పాలన చేతగాని జగన్ వైఫల్యాలు ఓ వైపు మెడకు ఉరితా డులా చుట్టుకుంటున్నాయని, ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత మరో కేసులు పెడుతున్నారని, టీడీపీ హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ సీఎం జగన్ సహా వైసీపీ నేతలంతా అబద్ధాలు ప్రచా రం చేశారని, కానీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లు అయినా ఒక్క ఆధా రం చూపించలేకపోయారని అన్నారు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేశారని, కానీ జగన్ రాజకీయకక్షతోనే వాటిని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా లేకుండా చేస్తున్నారని అన్నారు. చంద్రబాబుపై పెట్టిన

- మీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి.
  నీ సంగతి ఏంటో ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటాం
- జగన్ ప్రభుత్వంపై మండిపడ్డ పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు

అక్రమ కేసు రిమాండ్ రిపోర్ట్‌లో పేజీ నెం-16లో ఒక పేరాలో రూ. 145.37 కోట్లని, మరో పేరాలో రూ. 279 కోట్లు అని, పేజీ నెం-21లో అసలు ఎటుపోయిందో, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తెలియదని సీఐడీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

ఈ సొమ్మంతా డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేలకుండా, చంద్రబాబు తప్పు చేశాడని అబద్దాలు ఆడటం దారుణమన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వం ఫైబర్ నెట్ ఏర్పాటుకు రూ. 280 కోట్లు ఖర్చు చేస్తే... రూ. 900 కోట్ల ఆదాయం వచ్చిన మాట నిజం కాదా? అని ప్రశ్నించారు. ఇందులో అవినీతి జరిగిందని వైసీపీ నేతలు చెప్పడం దారుణమన్నారు.

జగన్ రెడ్డి వ్యవస్థలను మేనేజ్ చేసి ఎటువంటి తప్పు చేయని చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. దళితుడిని చంపి డోర్ డెలివరి చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిల్ ఇప్పించి బయటకు తీసుకొచ్చారని, చేతకాని చవట పాలనలో నేరస్తులు బయట తిరుగుతుంటే నిరపరాధులు చెరసాలలో ఉన్నారని అన్నారు. అరాచక పాలనకు కాలం చెల్లిందని, ఏ తప్పు చేయకపోయినా ఏ ఆధారాలు లేకపోయినా అవినీతి జరిగిందని చెబుతున్నారు తప్పితే ఒక రూపాయి అయినా తీసుకున్నట్లు నిరూపించలేకపోయారని అన్నారు. వైసీపీ రాబోయే రోజుల్లో కనుమరుగు కావడం ఖాయమన్నారు.

# సీఎం జగన్‌కి మంచి బుద్ధి ఇవ్వు తల్లీ..!

-నెల్లూరులో శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని వేడుకున్న తెలుగు మహిళలు
-చంద్రబాబును జైలు నుంచి విడుదల చేయాలంటూ పూజలు
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి



నెల్లూరు (చైతన్యరథం) : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీపై కక్ష కట్టారని ఆరోపించారు నెల్లూరు జిల్లా తెలుగుమహిళలు. చంద్రబాబునాయుడు అరెస్టుకి నిరసనగా రోజుకో విధంగా ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో తెలుగుమహిళలు నగరంలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారికి కైంకర్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.అనంతరం దేవస్థానం ఎదుట టెంకాయలు కొట్టారు.. అనంతరం మాజీ మునిసిపల్ ఛైర్పర్సన్ తాళ్ళ పాక అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సైకోలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డాడు. దోచుకోవడం, దాచుకోవడం, కూల్చడం... ఇవి మాత్రమే జగన్ కి తెలుసని అన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాపం జగన్ దేనని విమర్శించారు. అదేవిధంగా మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి మాట్లాడుతూ సైకో ముఖ్యమంత్రి పాలనకు ఏపీలో జరుగుతున్న దారుణాలే ఉదాహరణ అని అన్నారు. పూర్తి కుట్రతోనే చంద్రబాబును జైల్లో పెట్టారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందన్న ఆమె... జగన్ అవినీతి చిట్టాను బయటికి తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ ముఖ్య మహిళ నేతలు పాల్గొన్నారు.

## దీక్షా శిబిరం నుండి చల్లాలమ్మ గుడి వరకు పొర్లు దండాలు చేసిన గన్ని



ఉంగుటూరు (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఉంగుటూరు నియోజకవర్గ కేంద్రం ఉంగుటూరులో 29 వ రోజు జరుగుతున్న రిలే నిరహార దీక్షలో భాగంగా దీక్షా శిబిరం వద్ద నుంచి చల్లాలమ్మ గుడికి పొర్లుదండాలు చేసి చల్లలమ్మ అమ్మవారిని దర్శించుకుని చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని, ప్రత్యేక పూజలు చేసిన ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రెడ్డి సూర్యచంద్రరావు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ గోరుముచ్చు గోపాల్ యాదవ్, ఉంగుటూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వివిధ హోదాలలో ఉన్న టీడీపీ కుటుంబ సభ్యులు, తెలుగుదేశంపార్టీ తరపున గెలిచిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చంద్రబాబును త్వరగా విడుదల చేయాలని ప్రత్యేక పూజలు



- గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సతీమణి ఆధ్వర్యంలో పూజలు, రిలే నిరాహార దీక్షలు

పిడుగురాళ్ల (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, బాబు రిమాండ్ నుంచి త్వరగా బయటకు రావాలని కోరుకుంటూ, గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సతీమణి యరపతినేని నాగమణి , యువ నాయకులు యరపతినేని నిఖిల్ పిడుగురాళ్ల పట్టణంలోని పిల్లుట్ల రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, శివాలయం నందు చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల గోత్రనామాలతో అభిషే కాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం శివాలయంలో పిడుగురాళ్ల పట్టణ మరియు పిడుగురాళ్ల మండల మహిళల ఆధ్వర్యంలో కుంకుమార్చన నిర్వహించడం జరిగింది.

అనంతరం బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ, "బాబు కి తోడుగా ఒక నియంతపై పోరాటం" లో మేము సైతం అంటూ, నారా భువనేశ్వరికి, నారా బ్రాహ్మణికి తమ మద్దతు తెలుపుతూ యరపతినేని నాగమణి,పిడుగురాళ్ల పట్టణ, పిడుగురాళ్ల మండల మహిళల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యరపతినేని నాగమణితో పాటు యువ నాయకులు యరపతినేని నిఖిల్, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్నాటి వరలక్ష్మి, పిడుగురాళ్ల పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు చల్లగుండ్ల సీత, పిడుగురాళ్ల మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు పరుచూరి వెంకటరమణ,గురజాల నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు నెల్లూరి శివ నాగేంద్రం, పల్నాడు జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి పాదర్తి రాజేశ్వరి,పల్నాడు జిల్లా తెలుగు మహిళా అధికార ప్రతినిధి సుందరగిరి నజీమున్, పల్నాడు జిల్లా తెలుగు మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి కత్తి సరోజిని, అక్షర ఫౌండేషన్ గుండాల మల్లేశ్వరి, దాచేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు షేక్ షాభినాబీ, మాచవరం మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు సయ్యద్ మీరాభి, మాదినపాటి నాగూర్ బీ, బేతాళ మాధవి, పిల్లు ట్ల సర్పంచ్ లగుమవరపు శివ పార్వతి, రావి వెంకటరమణ, తాళ్ల నిర్మల, వడ్డవల్లి అనురాధ, అద్దంకి పద్మ, దియ్యా విజయ, కోయా హనుమాయమ్మ , సీతమ్మ, గుదే నాగులు, ఉన్నం భారతి, చల్లగుండ్ల సరోజినీ, నల్లపాటి మానస, కత్తి సుజాత, కడియం భారతి పట్టణ, మండల పార్టీ కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, వార్డు, గ్రామ స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు, ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది.

## చంద్రబాబుకు న్యాయం జరగాలని దేవాలయాలల్లో ప్రత్యేక పూజలు



కైకలూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించిన నేపధ్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు పట్టణంలో మండల పార్టీ అధ్యక్షుడు పి త్రినాథ్ రాజు అధ్వర్యంలో చంద్రబాబు నాయుడుకి కోర్టుల్లో న్యాయం జరగాలని అలాగే అయన పై మోపబడిన నిందలన్ని తొలగి సురక్షితంగా తిరిగి బయటకు రావాలని కొరుతూ మిసాల వెంకన్న స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పోలవరపు లక్ష్మి, మాజీ జడ్పీటీసీ విజయలక్ష్మి, వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పి జె ఎస్ మాల్యాద్రి, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జానీ, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు, కె కె బాబు జిల్లా యాదవ సాధికారిక కార్యదర్శి గంగుల యేసు రాజు జిల్లా రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇదా వెంకట్ శ్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వాసిపల్లి సతీష్ ఖన్నా మండల పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కనిశెట్టి శ్యాము, పంచాయతీ వార్డు మెంబర్ మంచికంటి, వాసు పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పడమట వాసు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆచంట వినయ్, తెలుగు మహిళ నాయకురాలు శీలం కృష్ణవేణి, ఎలిషా, రాజు , విరాబత్తిన సుధా, యశ్వంత్, అట్లూరి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా దేవాలయాల్లో అభిషేకాలు,పూజలు

- తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్



తంబళ్లపల్లె (చైతన్యరథం): తంబళ్లపల్లె నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు శంకర్ యాదవ్ ఆదేశాలు మేరకు.. మన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వీలైనంత త్వరగా రిమాండ్ నుండి బయటకు రావాలని, మన అధినేతకు మద్దతుగా.. బి.కొత్తకోట మండలం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో.. బి.కొత్తకోట లోని అంజనేయస్వామి దేవాలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, 101 కొబ్బరికాయలు సమర్పించడం జరిగింది. బాబుకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట టౌన్ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కనకంటి ప్రసాద్, రాజంపేట బీసీ కార్యదర్శి మోటుకు శివ, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎండి మస్తాన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుకుమార్, మాజీ ఉపసర్పంచ్ షఫీవుల్లా, దేరంగుల నారాయణ, గట్టు రెడ్డెన్న, టౌన్ తెలుగు యూత్ అధ్యక్షులు చాకన రాజా, ఎస్సీ సెల్ సురేంద్రబాబు, కుదుము రంజిత్ కుమార్, దేవుడు నాగరాజు, కొత్తపల్లి సీన, మగ్గాల శ్రీనాథ్, మగ్గాల శివ, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ తడికలపూడి గాంగేశ్వర స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించిన టీడీపీ నాయకులు



తడికలపూడి (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా చంద్రబాబు త్వరగా మచ్చ లేని నాయకుడిగా విడుదల కావాలని కోరుతూ తడికలపూడిలో శ్రీ గాంగేశ్వర స్వామి (శివాలయంలో) వారి ఆలయంలో చింతలపూడి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, టిడిపి నాయకులతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షుడు తూతా లక్ష్మణరావు,గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొంతు వెంకటేశ్వరరావు, సెక్రటరీ మెరుగు సుందర్ రావు, ,మాజీ డీసీసీబీ డైరెక్టర్ బొప్పన అంజియ్య,సీనియర్ నాయకులు సిరిగుబత్తుల నాగేశ్వరావు, పలివెల సత్యనారాయణ, మొట్టికాయల నాగయ్య, పల్లంటి నాగేశ్వరావు, నల్లూరి రామకృష్ణ, గారపాటి మురళి, చవటపల్లి నాగరాజు ,చింతలపూడి నియోజకవర్గ తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ బలుసు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఖాసాపేటలో బంగారమ్మ తల్లికి పసుపుకుంకుమలు సమర్పించిన కోళ్ల దంపతులు

ఖాసాపేట (చైతన్యరథం): లక్కవరపుకోట మండలం, ఖాసాపేట గ్రామంలోని మంగళవారం బంగారమ్మ తల్లి అమ్మవారి పూజారి ఇంటి దగ్గర శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ పసుపుకుంకుమలు సమర్పించినంతరం బంగారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి చంద్రబాబు, నారా వారి కుటుంబసభ్యులు పేరు మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మనోధైర్యంతో కూడిన సంపూర్ణ ఆయురారోగ్యాలు చేకూరాలని, శత్రుశేష మూకలు నుండి కాపాడాలని, వైసీపీ ప్రభుత్వ అరాచకపాలన నుండి రాష్ట్ర ప్రజలను రక్షించి కాపాడాలని కోరుతున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు, ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, కోళ్ల రామునాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత మరియు తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం ప్రజల కోసం తపించే వ్యక్తి చంద్రబాబు నాయుడు

- తన జీవితాన్నే ప్రజాసేవకు అంకితం చేసిన మహనీయుడు
- న్యాయస్థానాల్లో న్యాయం జరగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు
- మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



**విజయవాడ (చైతన్యరథం) :** 31 వ డివిజన్ పరిధిలోని ముత్యాలంపాడు శివాలయంలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి 45 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిరంతరం ప్రజల కోసం తపించి మూడు సార్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలు అందించి ,రాష్ట్రానికి ప్రపంచ పటంలో ఒక గుర్తింపును తెచ్చి, ఈ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి తన జీవితాన్నే ప్రజాసేవకు అంకితం చేసి కక్షపూరిత రాజకీయాలతో అరెస్టయి జైలు పాలైన చంద్రబాబు నాయుడు కి న్యాయస్థానాలలో న్యాయం జరగాలని ఆకాంక్షిస్తూ 116 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, బాబు ఆరోగ్యం నిలకడగా ఉండాలని వెంటనే విడుదల చేయాలని ... రాష్ట్రంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికక్కడ తెదేపా శ్రేణులు, సాధారణ ప్రజలు పాదయాత్రలు, కొవ్వొత్తుల ర్యాలీలు, జలదీక్షలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని, దీనిని బట్టి చంద్రబాబు నాయుడుపై ప్రజలకు ఎంత నమ్మకం ఉందో అర్థమవుతుందని, ఒక రాజకీయ నాయకుడు అక్రమ నిర్బంధంలో ఉండగా ప్రపంచ వ్యాప్తంగా ఎంత ఎత్తున నిరసన జ్వాల లు రావడం ఇదే మొట్టమొదటిసారి తెలిపారు. ఈ అక్రమార్కులు పెట్టిన అన్యాయమైన కేసుల నుంచి న్యాయస్థానాలలో న్యాయం కలగాలని, వారు అతి త్వరలోనే అన్ని కేసుల నుండి విముక్తి కలగాలని ఆకాంక్షిస్తూ ఈరోజు సెంట్రల్ నియోజకవర్గంలో ముత్యాలంపాడు శివాలయంలో 116 కొబ్బరికాయలు కొట్టడం జరిగినది అని, ఆ పరమశివుడు దయవల్ల వారు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో.. టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, దెందుకూరి మురళి కృష్ణంరాజు,ఘంటా కృష్ణమోహన్, గార్లపాటి విజయ్ కుమార్,నాలం కోటేశ్వరరావు, ప్రసాద్, చౌదరి సూర్యనారాయణ, బంగారునాయుడు, సింగం వెంకన్న ,జాన్ వలి,చంద్రశేఖర్,సెంకర్ సాయి,ఒమ్మి సంతోష్,గద్దం రాజు, సుబ్బారావు, చిలువూరి నాగయ్య,కోట నారాయణ, అవుల మంద మారుతి,రాజ్యలక్ష్మి,శేషమ్మ, చిన్ని,లక్ష్మీ సరదా, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసుల కోసం రైతాంగం గొంతుకోస్తున్న జగన్ రెడ్డి



మైలవరం (చైతన్యరథం): చంద్రబాబునాయుడు త్వరగా విడుదల కావా లని కోరుతూ మైల వరం పాత మసీదులో మాజీ మంత్రి, టీడీపీ నేత దేవి నేని ఉమామహేశ్వరరావు, టీడీపీ నాయకులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం మైలవరం దీక్ష శిబిరంలో కళ్ళకు గంతలు కట్టుకొని టీడీపీ నాయకులు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం దేవినేని ఉమా మాట్లాడుతూ... ఓటు అనే ఆయుదంతో ప్రజలు నిన్ను దించడం ఖాయమని, అధికారాన్ని చూసు కుని జగన్ రెడ్డి మిడిసిపడుతున్నారని అన్నారు. 151 సీట్లు వచ్చాయని మదంతో... విచ్చలవిడిగా రాష్ట్రంపై పడి దోచుకుంటు న్నారని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా హత్యలకు పాల్ప డుతూ రాష్ట్రాన్ని అరాచకాంధ్రాగా మార్చేశారని మండిపడ్డారు. ప్రజలు కడుతున్న పన్నులను లాయర్లకు ఫీజులుగా ఇచ్చి న్యాయవ్యవస్థలను సైతం పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు.

నిత్యం ఏదోక అబద్ధం కోర్టులకు చెబుతూ కేసును సాగదీస్తున్నారని అన్నారు. ముందస్తు ఎన్నిక ల కోసం మూడు రోజులు ప్రధాని అపాయింట్మెంట్ కోసం పడిగాపులు పడిన జగన్ రెడ్డి. రైతాంగం కోసం కృష్ణా జలాలపై ప్రధానికి వినతి పత్రం కూడా ఇవ్వలేకపోవడం చేతగానీతనం కాదా? అని ప్రశ్నించారు. కృష్ణా జలాలపై జగన్‌రెడ్డి మీడియా ముందుకు వచ్చి సమాధానం చెప్పా లని, తన ఆస్తులను కాపాడుకోవడం కోసం నీటిని పక్క రాష్ట్రానికి తాకట్టు పెట్టి ఏపీ రైతాంగానికి ఉరితాడు వేస్తున్నాడని మండి పడ్డారు. రైతంగానికి జగన్ రెడ్డి బహిరంగ సమాధానం చెప్పాలని దేవినేని ఉమా డిమాండ్ చేశారు.

## దేవాలయాలలో చంద్రబాబు విడుదల కావాలని ప్రత్యేక ప్రార్ధనలు

- నిర్వహించిన పుల్లల చెరువు గ్రామం టీడీపీ నాయకులు



యర్రగొండపాలెం (చైతన్యరథం): నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ నాయకులు పుల్లల చెరువు మండ లం పుల్లల చెరువు గ్రామంలోని శ్రీ కోదండ రాముల వారి స్వామి, ఆంజనేయ స్వామి, గుడిలో ప్రత్యేక పూజ నిర్వహించి 101 టెంకాయలు కొట్టినారు కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రబాబు త్వరగా జైలు నుండి విడుదల కావాలని గ్రామ ప్రజలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో పుల్లల చెరువు మండలం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపులపై ఉన్న దృష్టి ప్రజలపై లేదు

- ఎన్ని రోజులు ఇలా కేసులు పెట్టి ప్రజలను ముభ్యపెడతావ్
- లేని అవినీతిని చంద్రబాబుపై రుద్దాలని చూస్తున్నారు
- సీఎం జగన్ తీరుపై నిప్పులు జరిగిన పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): సీఎం జగన్ కు ప్రతిపక్షాలపై కక్ష సాధింపు మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అక్రమ కేసులతో మమ్మల్ని భయపెట్టాలని చూడ టం జగన్ అవివేకం అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజల్లోకి విస్తృతంగా వెళుతుండటంతో దానికి భయపడిన జగన్ అవినీతి అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు. నాలుగున్నరేళ్లుగా ఒక రూపాయి అవినీతి నిరూపించలేని జగన్.. ఇప్పుడు వారిపై అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు అవినీతి లేని స్కిల్ డెవలప్మెంట్ అంశంలో కేసులు పెట్టి చంద్రబాబుని అక్రమంగా నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎక్కడ బెయిల్ వస్తుందోనన్న అనుమానంతో వరుసగా కేసులు పెడుతున్నారని దీనినిబట్టే ప్రభుత్వ కక్ష సాధింపు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.

టీడీపీ అధికారం లో ఉండగా 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని చెప్పిన సీఎం జగన్ ఇప్పటివరకు ఒక్క రూపాయి అవినీతి నిరూపించగలిగారా అని ప్రశ్నించారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్ర బాబుకు బెయిల్ రాకుండా చేస్తున్నారని సునీత విమర్శించారు. మనుషుల్ని హత్యలు చేసి, దోపిడీలు చేసిన నేరస్తులు బయట తిరుగుతుంటే ..ఏ తప్పు చేయని చంద్రబాబుని జైలులో నిర్బంధించారని ఆమె అన్నారు. నిరసనలు తెలియజేస్తున్న తనపై కూడా వరుసగా కేసులు పెట్టుకుంటూ పోతున్నారని మాపై కేసులు పెట్టినా, జైలుకు పంపినా పోరాటం మాత్రం ఆపేది లేదని స్పష్టం చేశారు.

## న్యాయవ్యవస్థలను ప్రభావితం చేసేలా జగన్ ప్రయత్నం

- తప్పుడు ఆధారాలతో కోర్టులను సైతం పక్కదారి పట్టిస్తున్న ప్రభుత్వం
- అక్రమ కేసుల నుంచి చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని కోరుతూ పెదకాకాని దర్గాలో టీడీపీ శ్రేణుల ప్రత్యేక ప్రార్థనలు



గుంటూరు (చైతన్యరథం) : టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసుల నుంచి క్షేమంగా బయటకు రావాలని కోరుతూ మంగళవారం గుంటూరు నగర శివారులోని పెదకాకాని బాజీబాబా దర్గాలో టీడీపీ శ్రేణులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కదిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ అత్తార్ చాంద్ బాషా అధ్వర్యంలో దువా కార్యక్రమం చేపట్టారు. అనంతరం అత్తార్ చాంద్ భాషా మాట్లాడుతూ... ఎటువంటి ఆధారాలు లేని కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును అక్రమంగా ఇరికించి నెలరోజులకుపైగా రిమాండ్‌లో ఉంచడం బాధాకరమని అన్నారు. న్యాయవ్యవస్థలను సైతం జగన్ ప్రభుత్వం ప్రభావితం చేసేలా ప్రయత్నం చేస్తున్నారని, చంద్రబాబును జైలు నుంచి బయటకు రాకుండా అడ్డుకునేందుకు నిరంతరం తప్పుడు సమాదారంతో కోర్టులను సైతం పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. 73 ఏళ్ల వయసున్న వ్యక్తిని జైల్లో పెట్టి హింసించడం దారుణమని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబును కక్షపూరితంగా అక్రమ అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చంద్రబాబు, లోకేష్ బయట ఉంటే తమ ఆటలు సాగవని భావించిన జగన్ గ్యాంగ్ తప్పుడు ఆధారాలు సృష్టించి అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. గత 32 రోజుల నుంచి వేధిస్తున్న ఈ కేసులో చంద్రబాబుకు కడిగిన ముత్యంలా బయటకు రావడం ఖాయమని, ఆ బాజీబాబా ఆశీస్సులు చంద్రబాబుకు తప్పకుండా ఉంటాయని... త్వరలోనే ఆయన జైలు నుంచి విడుదల అవుతారని అత్తార్ చాంద్ భాషా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బందారు హుస్సేన్‌రావు, రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ హాజీ షేక్ హసేన్ భాష, రాష్ట్ర కార్యాలయ ఆహ్వాన కమిటీ సభ్యులు ఎం.ఎం బేగ్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు ఎం.ఎస్ బేగ్, విజయవాడ పార్లమెంట్ సెక్రటరీ ఇందిరా ప్రియదర్శిని, విజయవాడ తెలుగు మహిళ పాలడుగు వినీలా, టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర, మొహమ్మద్ ఇబ్రహీం, జనసేన నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు ఎక్స్ కౌన్సిలర్ శంకర, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును దుర్మార్గుల నుంచి ఆ భగవంతుడు కాపాడాలి

- చీరాలలో ఎం.ఎం. కొండయ్య ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల ప్రత్యేక ప్రార్థనలు



చీరాల (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దుర్మార్గుల, దుష్టశక్తుల బారినుండి తనపై వచ్చిన దొంగ ఆరోపణలు... దొంగ అభియోగాలు చేసిన వ్యక్తుల పన్నాగాలు పటాపంచలు చేస్తూ విజయముద్రై జైలు నుంచి క్షేమంగా తిరిగి రావాలని ఎం.ఎం కొండయ్య అధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చీరాలలోని కొత్తపేటలోని పంట కాలువ వద్ద ఉన్న మసీదులో, పట్టణంలోని లూథరన్ మార్ఫ్ చర్చి వద్ద, గొల్లపాలెంలోని గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద, వేటపాలెం అనుమల్లిపేట శివాలయం నందు పూజలు నిర్వహించారు. ఎటువంటి ఆధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా ఇరికించి శునకానందం పొందుతున్నారని అన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు నాసిక వీరభద్రయ్య, గుత్తి వీర ప్రసాదరావు, షేక్ సుభాని, ఉసురుపాటి సురేష్, కొమ్మనబోయిన రజినీ, గుత్తి శివ య్య, బుద్ది బసవచారి, కూరపాటి పూర్ణ, అమర్, దగ్గుబాటి వెంక ట్రావు, షేక్ మోహిద్దీన్, నరాల తిరుపతి రాయుడు, తేలప్రోలు నాగేశ్వరావు, గుమ్మ వెంకటేష్, షేక్ కరిముల్లా, షేక్ లాల్ అహ్మద్, శరత్, శింగిరేసు కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు జైలు నుండి త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు - గోరంట్ల



రాజమండ్రి (చైతన్యరథం) : దేశంలోనే అదర్శ ముఖ్యమంత్రిగా పనిచేసిన టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వారికి దేవుడి ఆశీస్సులు, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడు వారిపై ఉంటాయని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు అయిన చంద్రబాబు నాయుడు జైలు నుండి త్వరగా విడుదల అవ్వాలని వారు ఆయురా రోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరుకుంటూ రాజమండ్రి టి.నగర్ శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో ( జోడు గుళ్లో ) రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా గోరంట్ల మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం,వారి భవిష్యత్ కోసం కష్టపడే వ్యక్తి నేడు జైల్లో ఉండడం బాధాకరమని, చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని, దేవుడు ఆశీస్సులు నిత్యం ఆయనపై ఉంటాయని గోరంట్ల అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మలపూడి గోవింద్,రోబ్బి విజయ శేఖర్,నల్లం శ్రీనివాస్, కొమ్మ శ్రీనివాస్,బూర దుర్గ ఆంజినేయులు,నల్లం ఆనంద్ కుమార్,సప్పా రమణ, కొబ్బరికాయలు కొట్టు వాసు, కొప్పిశెట్టి వెంకటరావు,వడ్డి వరప్రసాద్,బోయి రాము తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి బస్సు యాత్రను అడ్డుకుంటాం

**- గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ నేత మొహమ్మద్ నసీర్**



గుంటూరు (చైతన్యరథం) : ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేపట్టబోతున్న బస్ యాత్రను ఖచ్చితంగా అడ్డుకుని తీరతామని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ హెచ్చరించారు. టీడీపీ అధినేత అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మోహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో మాయాబజార్ వద్ద టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మైనార్టీ నేతలు తమ భారీ పాల్గొని చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని, జైలు నుంచి త్వరలోనే బయటకు రావాలని కోరుతూ ప్రత్యేక దువా నిర్వహించారు. ఈ దీక్షకు మద్దతుగా టీడీపీ మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ, మిర్చియార్డ్ చైర్మన్ మన్నవ సుబ్బారావు, జనసేన నాయకులు బందారు హుస్సేన్ తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... జగన్‌రెడ్డి ప్రభుత్వ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారని, కార్మిక రంగంతోపాటు ఆటోమొబైల్ రంగంపై ఆధారపడిన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎటువంటి ఆధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించి వైసీపీ నేతలు శునకానందం పొందుతున్నారని అన్నారు. పేద విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చేందుకు నాడు టీడీపీ హయాంలో సిల్క్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎటువంటి అవినీతి లేకపోయినా అందులో అవినీతి జరిగిందని అక్రమకేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, మైనార్టీలపై విపరీతమైన దాడులకు పాల్పడుతూ రాష్ట్రాన్ని దగా చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ నేతలకు మైనార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.
మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.... చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టు తనకు తెలియదని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చెప్పడం వింతగా ఉందన్నారు. తీవ్రమైన అవినీతి కేసుల్లో నిండా మునిగిపోయిన జగన్ రెడ్డి... పదేళ్లుగా బెయిల్ పై ఉండి వ్యవస్థలను సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. తన బెయిల్ రద్దు కాకుండా ఉండేందుకు కేంద్రానికి జగన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని, ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ కు రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.
మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ మాట్లాడుతూ.... దేశంలోనే అవినీతిపరుడు ఆదాయంలో నెంబర్ వన్‌గా ఉన్న సీఎం ఈరోజు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, 2024లో జరిగే ఎన్నికల్లో ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాయాబజార్ వ్యాపారులు జాద, మొహమ్మద్ అలీ, అమిర్, ఇంతియాజ్, అన్వర్, ఖుదుస్, హఫీజ్, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అలవోకగా అబద్ధాలు చెబుతున్న జగన్‌కు డాక్టరేట్ ఇవ్వాలి

- గవర్నర్‌తో సీఐడీ చీఫ్, ఏజీ భేటీ వివరాలు వెల్లడించాలి
- చిలకలూరిపేటలో 28వ రోజు కొనసాగిన టీడీపీ నిరాహార దీక్షలు



**చిలకలూరిపేట (చైతన్యరథం):** సీఎం జగన్ అలవోకగా అబద్ధాలు చెబుతున్నారని.. అబద్ధాలను కూడా అలవోకగా, అనర్గళంగా చెప్పడంలో ఆరితేరిన జగన్‌కు డాక్టరేట్ ఇవ్వాలని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. చంద్రబాబును 32రోజులుగా అక్రమ నిర్బంధంలో ఉంచారని, పైగా ఈ కేసులో గవర్నర్ ముందస్తు అవసరం లేదన్నారని.. అదే విషయాన్ని ఇన్ని రోజులుగా కోర్టుల్లో వాదిస్తూ కేసును వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారని.. అలాంటిప్పుడు ఉన్నట్లుండి సీఐడీ చీఫ్, అడ్వొకేట్ జనరల్ గవర్నర్‌తో భేటీ వెనక రహస్యాలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. తాను లండన్‌లో ఉన్నప్పుడు చంద్రబాబుని అరెస్టు చేశారని... ఆ విషయాలేవీ తనకు తెలియవు అన్నట్లే జగన్ మాట్లాడుతున్నారు. మరోవైపు ఇక్కడ ఉన్న గవర్నర్‌కు కనీసం సమాచారం ఇవ్వలేదు. ఎక్కడైనా గానీ ఒక రాష్ట్రంలో ఇలా కనీసం ముఖ్యమంత్రి, గవర్నర్‌కు తెలియకుండా ఒక మాజీ ముఖ్యమంత్రిని, ప్రతిపక్ష నేతను అరెస్టు చేసే సందర్భాలు ఉంటాయా? అని ఆయన ప్రశ్నించారు. జగన్ ఇకనైనా తన నాటకాలు కట్టబెట్టి చంద్రబాబు అక్రమ అరెస్టు వెనక దాగిన కుట్రలను బయపెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రం, కేంద్ర దర్యాప్తు సంస్థలపై నెపం నెట్టి తప్పించుకునే ప్రయత్నాలు మాని చేసిన తప్పులు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 28వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి దీక్షలో కూర్చున్నారు. సాయంత్రం దీక్ష ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. జగన్ నీతులు వల్లె వేస్తున్నారని.. తానేదో గొప్ప ప్రజాస్వామ్యవాదినన్నట్లు కబుర్లు చెబుతున్న జగన్ నాలుగున్నరేళ్లుగా చేస్తున్నదేంటని?, ప్రజాస్వామిక హక్కుల్ని అణచివేస్తూ నీతి సూక్తులా? అంటూ ప్రత్తిపాటి మండిపడ్డారు.

# అంతిమ విజయం ఎప్పటికీ ధర్మానిదే!

- రంగన్నగూడెం గ్రామంలో చంద్రబాబు విడుదల కావాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన టీడీపీ శ్రేణులు



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఈరోజు బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని ఆయన క్షేమాన్ని కోరుతూ రంగన్నగూడెం గ్రామంలోని రామాలయం, శ్రీకృష్ణ దేవాలయంలో గ్రామ ప్రముఖులు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణా రావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, స్థానిక టీడీపీ శ్రేణులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసినవాళ్లు, ప్రజల మేలు కోసం పాటు పడుతున్నవారికి ఎప్పటికీ హాని జరగదని పేర్కొన్నారు. తాత్కాలికమైన ఇబ్బందులు రావచ్చు.. అంతిమ విజయం మాత్రం ఎప్పటికీ ధర్మానిదే అని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే పెద్దలు ఎప్పుడూ చెప్పే మాట "ధర్మో రక్షతి రక్షితః" ఏ కాలంలో అయినా ఏ పరిస్థితిలో అయినా అదే మాట, పదే పదే నిరూపణ అవుతుందని అన్నారు. చంద్రబాబు విషయంలో కూడా అదే జరుగుతుందని ఆయన అన్నారు. అక్రమ కేసుల మబ్బులన్నీ తొలగిపోయి నిం దు చంద్రుడిలా చంద్రబాబు మళ్ళీ ప్రజల మధ్యకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు పుసులూరు పూర్ణ వెంకట ప్రసాద్, కసుకుర్తి అర్జునరావు, కొలుసు సూరిబాబు, ఆలపాటి సుబ్బారావు, కాట్రు పాపారావు, ముప్పా పూర్ణ చంద్ర రావు, కొలుసు బలరాం, కసుకుర్తి వెంకట నరసింహా రావు, కాట్రు రాంబాబు, కోట మురళీకృష్ణ, కొలుసు గంగాజలం, బి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం వధ... న్యాయం చెర : వర్ల కుమార్‌రాజా

- రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పాతరేస్తున్న జగన్‌రెడ్డి
- జగనాసురుడి దుర్మార్గాలకు ప్రజలు సమాధి కట్టడం తథ్యం అన్న వర్ల కుమార్ రాజా



**పామర్రు (చైతన్యరథం):** రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి జగన్‌రెడ్డి పాతరేస్తున్నారని, పౌరహక్కుల్ని హరిస్తున్నాడుని నియోజకవర్గ టీడీపీ నేత వర్ల కుమార్ రాజా వ్యాఖ్యానించారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో రూపాయి కూడా పక్కదారి పట్టింది అనడానికి చిన్న ఆధారం లేకపోయినా చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని కుమార్ రాజా ధ్వజమెత్తారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం గ్రమంలో ఎస్సీ సెల్ నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన చేపట్టిన రిలే నిరాహార దీక్షకు వర్ల కుమార్ రాజా, పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ తాడిశెట్టి నరేష్, హాజరై సంఘీభావం తెలిపారు. ప్రజా క్షేత్రంలో చంద్రబాబుకి వస్తున్న ఆదరణ, జగన్ రెడ్డి అరాచకాలపై ప్రజల్లో పెరుగుతున్న అసహనాన్ని తట్టుకోలేక కక్షతో కేసు నమోదు చేశారు. ప్రజల హక్కుల్ని హరించడమే లక్ష్యంగా జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలన సాగిందని అన్నారు. న్యాయం ధర్మం నమ్ముకున్న చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకి రావడం తథ్యమని, జగన్ రెడ్డి అరాచక పాలన నుండి రాష్ట్రానికి విముక్తి అనివార్యం అని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ్, మండల కార్యదర్శి లుక్కా రేణుకరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈడే వాసు, రాష్ట్ర బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, చెన్నుపాటి శ్రీధర్, మచిలీపట్నం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు చీలి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోరు సాగిస్తూ... బాబుకు మద్దతుగా సర్వమత ప్రార్థనలు


చంద్రబాబుకు మద్దతుగా నోటిపై వేలు నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి


అధినేత క్షేమంగా బయటకు రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేస్తున్న చదలవాడ అరవిందబాబు


యర్రగొండపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్రేణులు


చంద్రబాబు క్షేమం కోరుతూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న చీరాల టీడీపీ కార్యకర్తలు


బి.కే పార్థసారథి ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొడుతున్న శ్రేణులు


వాస్తవాలు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న కార్యకర్తలు


తిరుపతిలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్యకర్తలు


దర్శిలో సిల్క్ డెవలప్‌మెంట్ వాస్తవాలు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న కార్యకర్తలు


కడపలోని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, మాధవిరెడ్డి


దర్శిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కార్యకర్తలు


పాణ్యంలో వాస్తవాలు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్న గౌరు చరిత రెడ్డి


ఎమ్మెల్యే జోగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన


కావాలి మసీదుల్లో ప్రార్థనలు నిర్వహిస్తున్న మాలేపాటి సుబ్బానాయుడు


పీలేరు టౌన్‌లో సామూహిక ప్రార్థనలు నిర్వహిస్తున్న శ్రేణులు


సిల్క్ డెవలప్‌మెంట్ కేసు గురించి వాస్తవాలు తెలియజేస్తున్న భూమా అఖిల ప్రియ

# పోరు సాగిస్తూ... బాబుకు మద్దతుగా సర్వమత ప్రార్థనలు


సిల్క్ డెవలప్‌మెంట్‌లోని వాస్తవాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి


గురజాల చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న కార్యకర్తలు


శింగనమలలో కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న కార్యకర్తలు


చంద్రబాబు క్షేమం కోరుతూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపడుతున్న తెలుగు మహిళలు


ఎం.ఎస్ బేగ్ ఆధ్వర్యంలో  గుంటూరు శివారు పెదకాకాని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న చిత్రం


పాయకరావుపేటలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్యకర్తలు


ప్రత్తిపాడులో ప్రత్యేక పూజలు చేపట్టిన కార్యకర్తలు


చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న జ్యోతుల నెహ్రూ


జగ్గంపేటలోని చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న కార్యకర్తలు


కరపత్రాలు పంపిణీ చేస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు


ప్రొద్దుటూరులోని ఆలయంలో కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్న శ్రేణులు


కిర్లంపూడిలోని మసీదులో ప్రార్థనలు నిర్వహిస్తున్న కార్యకర్తలు



శ్రీకాళహస్తిలో కార్యకర్తల రిలే నిరాహార దీక్ష


ప్రొద్దుటూరులోని ఆలయంలో పూజలు చేస్తున్న కార్యకర్తలు


చంద్రబాబుకు మద్దతుగా పూజలు చేపడుతున్న కార్యకర్తలు

# పోరు సాగిస్తూ... బాబుకు మద్దతుగా సర్వమత ప్రార్థనలు


నంద్యాల నియోజకవర్గంలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న కార్యకర్తలు


రాజంపేటలో భత్యాల చెంగల రాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు


పి.గన్నవరంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న కార్యకర్తలు


గూడూరులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న శ్రేణులు


ముమ్మిడివరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న కార్యకర్తలు


అనపర్తిలో బాబుకు మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న చిత్రం


కళ్యాణదుర్గంలో ప్రత్యేక ప్రార్థనలు చేపడుతున్న మాదినేని ఉమామహేశ్వరనాయుడు


కశింకోట దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న కార్యకర్తలు



విజయవాడలో శ్రేణులతో కలిసి రిలే నిరాహార దీక్ష చేపడుతున్న గద్దె రామ్మోహన్ రావు


చంద్రబాబుకు మద్దతుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్యకర్తలు



రేపల్లిలో చంద్రబాబుకు మద్దతుగా ప్రత్యేక పూజలు చేపడుతున్న కార్యకర్తలు


గద్దె అనురాధ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న తెలుగు మహిళలు


చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్ష చేపడుతున్న తెనాలి శ్రావణ్‌కుమార్


జగ్గయ్యపేటలోని మసీదులో ప్రార్థనలు చేస్తున్న శ్రీరాం తాతయ్య


ఈటె స్వామీదాసు ఆధ్వర్యంలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న చిత్రం

# వివాహంపై రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు..



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాధించుకున్నాడు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు అహర్నిషలు కృషి చేస్తున్నాడు. దీనిలో భాగంగానే అ మధ్య భారత్ జోడో యాత్ర పేరిట ప్రజల్లో కలియ తిరిగి వారి సాదకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందంటూ భరోసా కల్పించారు. ఇదిలా ఉంటే రాహుల్ గాంధీ పెళ్లి గురించి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

తాజాగా సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ తెలంగాణతో సహా ఐదు రాష్ట్రాల్లో ఎలక్షన్ షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేవిధంగా రాహుల్ గాంధీ వ్యూహాలు రచిస్తున్నారు. దీనిలో భాగంగానే రాహుల్ గాంధీ ఇటీవల రాజస్థాన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా జైపూర్ మహారాణి కాలేజీ విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని ఆయన పెళ్లి, ఆహార అలవాట్ల గురించి అడిగారు. వీటిపై రాహుల్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు.

రాహుల్ గాంధీ విద్యార్థినులతో ముచ్చటించిన సందర్భంలో.. మీరు చాలా స్మార్ట్ గా, అందంగా ఉంటారు, మరి పెళ్లి గురించి ఎందుకు ఆలోచించడం లేదు? అని ఓ యువతి అడిగింది. స్పందించిన రాహుల్ గాంధీ, తాను తన పనుల్లో, పార్టీ వ్యవహారాల్లో పూర్తిగా నిమగ్నమయ్యానని, అందుకే వివాహం గురించి ఆలోచించట్లేదని సమాధానం ఇచ్చారు. తాను కాకరకాయ, బఠానీ తప్ప మిగతా అన్ని ఆహార పదార్థాలు తింటానని చెప్పారు. ఇష్టమైన ప్రదేశాలు ఏమిటి? అని అడగగా, తాను ఇప్పటి వరకు వెళ్లని ప్రాంతాలే తనకు ఇష్టమైనవన్నారు. తాను ఎప్పటికప్పుడు కొత్త ప్రదేశాలు చూడాలనుకుంటానని చెప్పారు. మీ చర్మ సంరక్షణ కోసం ఏం చేస్తారు? అని ఓ యువతి ప్రశ్నించారు. తాను సబ్బు, క్రీమ్‌లు పూయనని, కేవలం నీళ్లతోనే ముఖం కడుక్కుంటానని చెప్పారు.

# బే ఏరియా, మౌంటైన్ హౌస్‌లో 'కాంతితో క్రాంతి' విజయవంతం!

## కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఎన్ ఆర్ ఐలు




బే ఏరియా: ఎన్ ఆర్ ఐ టీడీపీ, జనసేనల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎన్నారై టీడీపీ, జనసేనల ఇచ్చిన పిలుపుమేరకు బే ఏరియా, మౌంటైన్ హౌస్ ఎన్నారైలు 'కాంతితో క్రాంతి' కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబుకు మద్దతును తెలియజేశారు. పెద్ద ఎత్తున ఎన్నారైలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా పలువురు ఎన్నారైలు జగన్ ప్రభుత్వ దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు. ఆధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ లో ఉంచడమే కాకుండా... తప్పుడు పత్రాలు కోర్టుకు సమర్పించి న్యాయవ్యవస్థలను సైతం పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఏపీలో రాజ్యాంగ వ్యవస్థలను జగన్ రెడ్డి భ్రష్టుపట్టించారని... అంబేద్కర్ రాజ్యాంగం బదులుగా రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందన్నారు. సైకో పాలన పోయి... సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఉందని పలువురు ప్రవాసాంధ్రులు పేర్కొన్నారు.

# మైసూరు ప్యాలెస్‌లో బంగారు సింహాసనం సిద్ధం



- నాలుగురోజులు సందర్శకులకు నోఎంట్రీ

బెంగళూరు : మైసూరు దసరా ఉత్సవాలకు దేశంలోనే ప్రత్యేకత ఉంది. ఓ వైపు రాజ సంస్థానం మరోవైపు ప్రభుత్వ కార్యక్రమాలతో సంబరాలు ఆడంబరంగా సాగుతాయి. మైసూరు రాజవంశస్థులు నవరాత్రి పూజల్లో భాగంగా అంబా విలాస్ ప్యాలెస్?లోని దర్బార్ హాల్‌లో శతాబ్దాలుగా వస్తున్న సంప్రదాయానికి సోమవారం శ్రీకారం చుట్టారు. రత్నఖచిత బంగారు సింహాసనాన్ని అమర్చారు. ఉదయం 10.05 - 10.30 గంటల శుభవేళ రాజమాత ప్రమోదాదేవి ఒడయార్ నేతృత్వంలో సింహాసనం అమరిక జరిగింది. ఈనెల 15 నుంచి 24 వరకు ప్యాలెస్?లో రాజ సంప్రదాయానికి అనుగుణంగా యువరాజు యదువీర కృష్ణదత్త చామరాజ ఒడయార్ నవరాత్రి పూజా కార్యక్రమాల పరంపరను కొనసాగిస్తారు. అందులో భాగంగా ప్యాలెస్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన బంగారు సింహాసనం విడిభాగాలను రాజమాత, భద్రతాధికారుల సమక్షంలో తెరిచారు. వాటిని దర్బార్ హాల్‌కు తీసుకొచ్చి అమర్చారు. అంతకుముందు దర్బార్ హాలులో గణపతి హోమం, నవగ్రహ, చండికా హోమాలను నిర్వహించారు. సిం హాసనం అమరిక తర్వాత ప్యాలెస్?కు పట్టపు ఏనుగు, గుర్రం, ఆవులకు పూజలు నిర్వహించారు. సాయంత్రం సింహాసనానికి విశేషమైన అలంకరణతో పూజించారు. ఈనెల 15న రత్నఖచిత సింహాసనానికి సింహాన్ని అమర్చడం ద్వారా దర్బార్‌కు శ్రీకారం చుడతారు. యువరాజు యదువీర్, సతీమణి రిషికా ఒడయార్ కంకణధారులవుతారు. తద్వారా నవరాత్రి పూజలు జరుగుతాయి. సింహాసనంపై యదువీర్ ప్రైవేట్ దర్బార్‌ను ప్రతిరోజూ నిర్వహిస్తారు. విజయదశమి రోజు సాయంత్రం ప్రైవేట్ దర్బార్ తర్వాత సింహాసనాన్ని విడిభాగాలుగా చేసే ప్రక్రియతో నవరాత్రి పూజలు ముగుస్తాయి.

# రాజస్థాన్ ఎన్నికల తేదీ మార్చాలని ఈసీకి బీజేపీ లేఖ..!



జైపూర్: రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల తేదీని మార్చాల్సిందిగా ఎన్నికల కమిషన్ కు బీజేపీ లేఖ రాయనుంది. షెడ్యూల్ ప్రకారం 200 అసెంబ్లీ స్థానాలున్న రాజస్థాన్‌లో నవంబర్ 23న ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఈసీ సోమవారంనాడు ప్రకటించింది. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి ఉంటుంది. అయితే, ఈతేదీ విషయంలో బీజేపీ తమ అభ్యంతరాలను తెలుపుతూ ఈసీకి లేఖ రాయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈసీ ప్రకటించిన నవంబర్ 23వ తేదీన కార్తీక శుద్ధ ఏకాదశి (దేవుత్తని ఏకాదశి) కావడం, విష్ణుమూర్తికి ప్రత్యేక పూజలు జరుపుకునే రోజు కావడం, అదేరోజు 45,000కు పైగా పెళ్లిళ్లు రాష్ట్రంలో జరుగనుండటంతో పోలింగ్ శాతంపై వీటి ప్రభావం పడుతుందని బీజేపీ అంటోంది. ఇందువల్ల వ్యాపార వర్గాలు సైతం ఓటింగ్‌కు హాజరయ్యే అవకాశం ఉండదని చెబుతోంది. పెళ్లిళ్లకు ఇప్పటికే వెడ్డింగ్ హాల్స్ బుక్ కావడంతో ఓటింగ్ శాతం తగ్గిపోయే అవకాశం ఉందని చెబుతోంది. ఇదే విషయాన్ని ఈసీ దృష్టికి తీసుకురానున్నట్టు బీజేపీ వర్గాలు తెలిపాయి. మధ్యప్రదేశ్ వ్యాప్తంగా 51,756 పోలింగ్ బూత్‌లను ఈసీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలో మొత్తం 5.27 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 2.75 మంది పురుషులు, 2.51 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 18-19 ఏళ్ల మధ్య ఉన్న 22 లక్షల మంది తొలిసారిగా ఓటు హక్కును వినియోగించు కోనున్నారు.

# ట్విట్టర్‌లో మార్పు.. వాళ్లు మాత్రమే రిప్లయ్‌లు ఇవ్వగలరు..!



ఢిల్లీ : ట్విట్టర్ బాస్ ఎలాన్‌మస్క్ ఏం చేసినా సంచలనమే. గతేడాది ప్రముఖ మైక్రో బ్లాగింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్విట్టర్' (ఎక్స్)ను టేకోవర్ చేసిన మస్క్, ఇక అప్పటి నుంచి సమూల మార్పులు చేస్తూ వస్తున్నారు. చివరికి ట్విట్టర్ పేరును 'ఎక్స్' అని మార్చేశారు. పిట్ట స్థానంలో ఎక్స్ లోగోను చేర్చారు. ఇటీవలే సంస్థ ఆదాయం పెంచుకోవడానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకూ ట్వీట్ డెక్ సర్వీసులు ఉచితం.. కానీ వాటిని పెయిడ్ సర్వీసులుగా మార్చేశారు. ఎక్స్ లో ఆడియో, వీడియో కాల్ సదుపాయం కల్పించనున్నట్లు ప్రకటించారు. తాజాగా ట్విట్టర్‌లో మరో కీలక మార్పు చేశారు.

ట్వీట్స్‌కు రిప్లయ్ ఇచ్చే విషయంలో సంస్థ కీలక మార్పును చేసింది. రిప్లయ్‌లను పరిమితం చేసేందుకుగానూ కొత్తగా ఆప్షన్ ను యాడ్ చేసింది. కేవలం వెరిఫైడ్ అకౌంట్ల నుంచి మాత్రమే రిప్లయ్‌లు వచ్చేలా మార్పు చేసింది. ఈ మార్పుతో ఇకపై వెరిఫైడ్ కాని యూజర్లు రిప్లయ్ ఇవ్వడం సాధ్యపడదు. కాగా, సాధారణ యూజర్లను కూడా వెరిఫైడ్ అకౌంట్ల వైపు మళ్లించేందుకే సంస్థ ఇలాంటి మార్పులకు శ్రీకారం చుట్టిందని పలువురు విమర్శిస్తున్నారు. మరోవైపు ఈ ఆప్షన్ వల్ల ప్రముఖులకు ట్రోలింగ్స్ బెడద తగ్గుతుందని మరికొందరు అంటున్నారు.

# పుణెలో దారుణం..
## చిరుత దాడిలో నాలుగేండ్ల బాలుడు మృతి



ముంబై : మహారాష్ట్ర పుణె జిల్లాలోని జున్నార్ ఏరియాలో దారుణం జరిగింది. ఓ పులి నాలుగేండ్ల బాలుడిని దాడి చేసి చంపింది. ఈ ఘటనను అటవీ శాఖ అధికారులు ధృవీకరించారు. జున్నార్ ఏరియాలోని అలే గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలంలో శివాన్ష్ భుజ్బాల్(4) అనే పిల్లాడు.. తన తాతతో కలిసి ఉన్నాడు. తాత వ్యవసాయ పనులు చేసుకుంటున్న సమయంలో పులి అక్కడకు వచ్చింది. ఆడుకుంటున్న బాలుడిపై దాడి చిరుత చేసింది. అతన్ని పక్కనే ఉన్న చెరుకు తోటలోకి లాక్కెళ్లింది. పిల్లాడి అరుపులు విన్న రైతులు అక్కడికి పరుగెత్తుకొచ్చారు. చిరుత నుంచి బాలుడిని తప్పించేందుకు రైతులు తీవ్రంగా యత్నించారు. చెరుకు తోటలో బాలుడిని వదిలేసి పారిపోయింది పులి. బాలుడి ముఖం, మెడ, తలపై తీవ్ర గాయాలవడంతో, చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. శివాన్ష్ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జమ్మూలో ఇద్దరు లష్కరే ఉగ్రవాదులు హతం

- కాశ్మీరీ పండిట్ సంజయ్ శర్మ హత్యలో ఈ ఉగ్రవాదుల హస్తం



జమ్మూ : జమ్ముకశ్మీరులోని షోపియాన్‌లో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు లష్కరే తొయిబా ఉగ్రవాదులు హతమయ్యారు. మంగళవారం తెల్లవారుజామున షోపియాన్ లోని అల్షిపొరా ప్రాంతంలో స్థానిక పోలీసులతో కలిసి భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడటంతో ప్రతిగా జరిపిన కాల్పుల్లో ఇద్దరు టెర్రరిస్టులు చనిపోయారని కశ్మీర్ జోన్ పోలీసులు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున షోపియాన్‌లోని అల్షిపోరా ప్రాంతంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైనట్లు జమ్మూ కాశ్మీర్ పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఇద్దరు ఉగ్రవాదులను మోరిఫత్ మక్బూల్, జాజిమ్ ఫరూఖ్, అలియాస్ అబ్రార్ గా గుర్తించారు. ఈ ఎదురుకాల్పుల గురించి జమ్మూకశ్మీర్ పోలీసులు ఎక్స్ లో పోస్టు చేశారు. కశ్మీరీ పండిట్ సంజయ్ శర్మహత్యలో వారి హస్తం ఉందన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలోని అచన్ ప్రాంతంలో బ్యాంక్ సెక్యూరిటీ గార్డు సంజయ్ శర్మను ఉగ్రవాదులు కాల్చిచంపారు. ఈ ఎదురుకాల్పుల అనంతరం జమ్మూకశ్మీర్ పోలీసులు, కేంద్ర బలగాలు ఉగ్రవాదుల కోసం గాలింపు కొనసాగిస్తున్నాయి.

చైతన్యరథం

# భారత్ ఇజ్రాయెల్‌కు అండగా ఉంటుంది: మోడీ

- నెతన్యాహుతో ఫోన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ..

ఇజ్రాయెల్ కు భారత్ అండగా ఉంటుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధం మధ్య ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ఇజ్రాయెల్ కౌంటర్ బెంజమిన్ నెతన్యాహుతో మాట్లాడారు, భారతదేశం "అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని ఖండిస్తుంది" అని అన్నారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న పరిస్థితులను నెతన్యాహు.. మోడీకి వివరించారు. ఈ విషయాన్ని ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. "ఈ క్లిష్ట సమయంలో భారత ప్రజలు ఇజ్రాయెల్‌కు అండగా నిలుస్తున్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో భారత్ తీవ్రంగా, నిర్ద్వంద్వంగా ఖండిస్తోంది" అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో ఉగ్రదాడుల వార్తలు తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయని ప్రధాని మోడీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఇజ్రాయెల్ కు భారత్ సంఘీభావంగా నిలుస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ పై హమాస్ శనివారం ఆకస్మికంగా దాడి చేసింది. ఈ ఘర్షణ మొదలైన నాటి నుంచి ఇప్పటి



వరకు ఇరు దేశాల వైపు 1,600 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ లో 900 మంది మరణించగా, 2,600 మంది గాయపడ్డారు.

ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 143 మంది పిల్లలు, 105 మంది మహిళలు సహా 704 మంది మరణించారని, 4,000 మందికి పైగా గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దక్షిణ ప్రాంతంలో సమర్థవంతమైన నియంత్రణ సాధించామని, సరిహద్దుపై పూర్తి నియంత్రణను పునరుద్ధరించామని ఇజ్రాయెల్ తెలిపింది. ఇజ్రాయెల్ భూభాగంలో దాదాపు 1,500 హమాస్ మిలిటెంట్ల మృతదేహాలు లభ్యమయ్యాయని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. కంచె గుండా ఒక్క ఉగ్రవాది కూడా ప్రవేశించలేదని రియర్ అడ్మిరల్ డేనియల్ తెలిపారు. చివరి రోజు ఒక్క ఉగ్రవాది కూడా కంచె గుండా లోపలికి ప్రవేశించలేదని చెప్పారు. దాక్కున్న ఉగ్రవాదులను హతమార్చేందుకు బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే ఇజ్రాయెల్ భూభాగంలో ఇంకా తక్కువ సంఖ్యలో ఉగ్రవాదులు తలదాచుకున్నారని ఐడీఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్) తెలిపింది.

# పాలస్తీనాకు సౌదీ అరేబియా మద్దతు



పాలస్తీనాకు సౌదీ అరేబియా మద్దతు ప్రకటించింది. సౌదీ అరేబియా ప్రధాని, క్రౌన్ ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్ పాలస్తీనాకు మద్దతు తెలిపారు. ఇజ్రాయెల్ మరియు హమాస్ మధ్య ఉద్రిక్తతలు పెరగకుండా నిరోధించడానికి తాను కృషి చేస్తున్నానని సౌదీ యువరాజు చెప్పారు.

ఇజ్రాయెల్ భారీ వైమానిక దాడులు కొనసాగిస్తున్న సమయంలో క్రౌన్ ప్రిన్స్ పాలస్తీనా అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో ఫోన్‌లో మాట్లాడారు. తమకు న్యాయం, హక్కులు లభించే వరకు సౌదీ పాలస్తీనా వెంటే ఉంటుందని తెలియజేశారు. సౌదీ శాంతి ప్రయత్నాలు కూడా కొనసాగుతున్నాయి.

మహ్మద్ అబ్బాస్ ఈ ఉదయం సౌదీ యువ రాజుకు ఫోన్‌లో కాల్ చేశాడు. ప్రస్తుత పరిస్థితులపై ఇద్దరూ చర్చించుకున్నారు. సంఘర్షణ పెరగకుండా, సామూహిక హింసను నివారించడానికి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మహ్మద్ బిన్ సల్మాన్ పాలస్తీనా అధ్యక్షుడికి తెలియజేశారు. పాలస్తీనా పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించిన సౌదీ అరేబియా, హక్కులు, న్యాయం సాధించబడే వరకు తాము అండగా ఉంటామని మహమూద్ అబ్బాస్‌తో చెప్పారు. సౌదీకి మద్దతుగా నిలిచినం దుకు ధన్యవాదాలు తెలిపారు.

దీని తర్వాత, సమస్యను పరిష్కరించడానికి సౌదీ క్రౌన్ ప్రిన్స్ జోర్డాన్ రాజు, ఈజిప్ట్ అధ్యక్షుడితో చర్చలు జరిపారు. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్‌లో చమురు ధరలు పెరుగుతున్నాయి. అరబ్ లీగ్ రేపు అత్యవసర సమావేశం నిర్వహించనుంది. ఈ విషయంలో అరబ్ దేశాల వైఖరి కూడా కీలకం కానుంది. యుఎస్‌తో సహా బయటి పార్టీలు యుద్ధంలో పాల్గొంటే మధ్యప్రాచ్యంలోని యుఎస్ స్థావరాలపై దాడులు చేస్తామని వివిధ దేశాలలోని సాయుధ సమూహాలు హెచ్చరించాయి.

# భారతీయ సాంప్రదాయ నృత్యాలు బంగ్లాదేశ్ ప్రజల హృదయాలను గెలుచుకున్నాయి



బంగ్లాదేశ్‌లో ఛాయానత్ ఆడిటోరియంలో భారతీయ సాంప్రదాయ కథ్‌పుత్లీ, రాజస్థాన్‌లోని తోలుబొమ్మ, నృత్యాల గొప్ప వారసత్వాన్ని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఇందిరా గాంధీ కల్చరల్ సెంటర్ (IGCC), ఢాకాలోని భారత హైకమిషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

భారతదేశానికి చెందిన సికందర్ లంగా, అతని బృందం విభిన్న ఇతివృత్తాలపై సాంప్రదాయ కత్‌పుత్లీని ప్రదర్శించారు. ఈ బృందం పప్పెట్ షోలు, కల్బెలియా జానపద పాటలు, నృత్యాలను కూడా ప్రదర్శించింది.

కత్పుత్లీ అనేది స్ట్రింగ్ పప్పెట్ థియేటర్, ఇది రాజస్థాన్‌కు చెందినది మరియు ఇది భారతీయ తోలుబొమ్మలాటలో అత్యంత ప్రజాదరణ పొందిన రూపం. కల్బెలియా నృత్య కదలికలు పాముని పోలి ఉంటాయి. రాజస్థాన్ యొక్క ఈ నృత్య రూపం UNESCO ఇంటాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ లిస్ట్‌లో చేర్చబడింది.

# రష్యాకు వెళ్లనున్నా పాలస్తీనా అధ్యక్షుడు

అమెరికా షాక్, భయాందోళనలో ఇజ్రాయెల్!

ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ఒకవైపు ఉధృతంగా సాగుతుండగా.. పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ సడన్ టర్న్‌లో రష్యా వెళ్లనున్నట్టు సమాచారం. గత శనివారం ఉదయం పాలస్తీనా హమాస్ బలగాలు ఎవరూ ఊహించని విధంగా ఇజ్రాయెల్ పై అకస్మాత్తుగా దాడికి దిగాయి. కేవలం 20 నిమిషాల్లోనే 5000 క్షిపణులను ప్రయోగించారు. ప్రతీకారంగా ఇజ్రాయెల్ కూడా దాడికి దిగింది. గాజా స్ట్రిప్ లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ముమ్మరం చేసింది. దీంతో అక్కడ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాగా, పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ హఠాత్తుగా రష్యా రాజధాని మాస్కోను సందర్శించబోతున్నట్లు రష్యా మీడియా పేర్కొంది. రష్యాలోని పాలస్తీనా రాయబారి ఈ సమాచారాన్ని అందించారని కూడా వారు పేర్కొన్నారు.

ఈ విషయమై పాలస్తీనా రాయబారి అబ్దెల్ హఫీజ్ నోఫాల్ మాట్లాడుతూ, "పాలస్తీనా అధ్యక్షుడు రష్యాకు వస్తున్నారు. అయితే, ఈ సందర్శన ఎప్పుడు జరుగుతుందనే దానిపై రష్యా వైపు నుండి అధికారిక ప్రకటన కోసం మేము ఎదురుచూస్తున్నాము. అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ ఈ పర్యటనలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంది.

ఇరువర్గాలు రోజూ సంప్రదింపులు జరుపుతున్నాయని, ఇరువర్గాల మధ్య సమాచార మార్పిడి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇజ్రాయెల్ సైనిక బలగాలు ఇప్పటికే గాజా స్ట్రిప్‌ను చుట్టుముట్టాయని చెబుతున్నారు. ఇంధనం,



నీరు, ఆహారంపై కూడా పరిమితులు ఉన్నాయి. ఈ సమయంలో పాలస్తీనా అధ్యక్షుడు రష్యాకు వెళ్లడం ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది.

రష్యాకు అన్ని అరబ్ దేశాలు, ఇరాన్ మరియు హమాస్ మరియు ఇజ్రాయెల్‌తో మంచి సంబంధాలు ఉన్నాయి. యుద్ధంలో ఇరువైపులా హింసను ఖండిస్తూ, స్వతంత్ర పాలస్తీనా రాజ్య అవసరాన్ని అమెరికా విస్మరించిందని రష్యా ఆరోపించింది.

# ఆఫ్ఘన్ భూకంపంతో మరణాల సంఖ్య 4,000కి పెరిగింది

- 2,000 పైగా గృహాలు నేలకొరిగాయి



ఆఫ్ఘనిస్తాన్ భూకంపం కారణంగా మరణించిన వారి సంఖ్య 4,000 దాటిందని ఆ దేశ ప్రభుత్వం తెలిపింది. గత శని వారం అఫ్ఘనిస్థాన్ పశ్చిమ ప్రాంతంలోని హెరాత్ ప్రావిన్స్‌లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య వరుసగా 4 సార్లు భూకంపాలు సంభవించాయి. ఇవి రిక్టర్ స్కేలుపై 5.5, 5.9, 6.2, 6.3గా నమోదయ్యాయి. ఆ తర్వాత అనేక భూకంపాలు వచ్చాయి. ఈ భూకంపం వల్ల హెరాత్ ప్రాంతంలోని 20గ్రామాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. 10,000 మందికి పైగా గాయపడ్డారు. దాదాపు వెయ్యి మందికి పైగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచా రం. 35 రెస్క్యూ టీమ్‌లకు చెందిన 1,000 మందికి పైగా రెస్క్యూ వర్కర్లు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నారు.

అఫ్ఘనిస్థాన్‌లో వరుస భూకంపాల కారణంగా 2000కు పైగా ఇళ్లు నేలమట్టమైనట్లు అఫ్ఘనిస్థాన్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏఎన్‌ఎంఏ) వెల్లడించింది. రాజధాని కాబూల్‌లో ఈ విషయమై అన్డీఎంఏ అధికార ప్రతినిధి ముల్లా సాదిక్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం మృతుల సంఖ్య 4000 దాటిందని, దాదాపు 20 గ్రామాల్లో 1,980 నుంచి 2,000 ఇళ్లు పూర్తిగా కూలిపోయాయని తెలిపారు.

# దుబాయ్‌లో లులు హైపర్‌మార్కెట్ ప్రారంభం

ప్రపంచంలోనే అతిపెద్ద షాపింగ్ మాల్ అయిన దుబాయ్ మాల్‌లో లులు హైపర్ మార్కెట్ కార్యకలాపాలు ప్రారంభించింది. యూఏఈ వాణిజ్య మంత్రి థానీ బిన్ అహ్మద్ అల్ సియుడి లులు గ్రూప్ చైర్మన్ యంఏ ప్రారంభోత్సవం యూసఫాలీ సమక్షంలో జరిగింది. దుబాయ్ మాల్ లులు హైపర్‌మార్కెట్ 258వ లులు గ్రూప్, దుబాయ్‌లో 104వది. 72,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న




దుబాయ్ మాల్ లులు హైపర్ మార్కెట్ కిరాణా, తాజా ఆహారం, పండ్లు, కూరగాయలు, బేకరీ, ఐటి, ప్రపంచవ్యాప్తంగా నేరుగా దిగుమతి చేసుకునే వివిధ రకాల ఆహార ఉత్పత్తులను అందిస్తుంది.

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దుబాయ్ మాల్‌లో లులు హైపర్‌మార్కెట్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా, గర్వంగా ఉందని లులు గ్రూప్ చైర్మన్ ఎంఏ అన్నారు. యూసఫాలీ తెలిపారు. డౌన్‌టౌన్ దుబాయ్, చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే నివాసితులు, సందర్శకులకు లులు అత్యుత్తమ, అత్యంత ఆధునిక షాపింగ్ అనుభవాన్ని అందజేస్తుందని ఆయన చెప్పారు.

గల్ఫ్ దేశాలు, ఈజిప్ట్, ఇండోనేషియా, మలేషియా, భారతదేశంలో రాబోయే రోజుల్లో మరిన్ని హైపర్ మార్కెట్లు తెరవబడతాయి. వచ్చే ఏడాది చివరి నాటికి 300 హైపర్‌మార్కెట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు యూసఫాలీ తెలిపారు. లులు హైపర్‌మార్కెట్‌కి సబీల్ పార్కింగ్ ద్వారా ప్రవేశం ఉంది. లులు గ్రూప్ సీఈవో సైఫీ రూపవాలా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎంఏ అష్రఫ్ అలీ, లులు గ్రూప్ డైరెక్టర్ ఎంఏ సలీం, రీజనల్ డైరెక్టర్లు జేమ్స్ వర్గీస్, తంపన్ కేపీ కూడా ఆందోళన వ్యక్తం చేశారు.


ఉక్కపోతతో డీహైడ్రేషన్ !!
రాజమండ్రి జైలులో ఉక్కపోతతో డీహైడ్రేషన్ తో ఇబ్బందిపడుతున్న చంద్రబాబు గారు.
వైద్యాధికారికి ఫిర్యాదు చేసి ములాఖత్ లో కుటుంబ సభ్యులకు తెలిపిన చంద్రబాబు గారు.
ఎందుకీ కక్ష సాధింపు ?